




www.aksharamtelugudaily.com

సుపరి అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 28 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 267 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బీసీ బిల్లు కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీ పంపాలి



# మన్మోహన్ జీవితం స్ఫూర్తిదాయకం

**వీడియో సందేశంలో ప్రధాని నరేంద్ర మోదీ**
**దేశం ఎప్పటికీ మన్మోహన్ సేవలను గుర్తుంచుకుంటుంది: సీఎం రేవంత్‌రెడ్డి**
**ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ సాకారం.. దేశం ఆయనను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది: రేవంత్**
**మాజీ ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి సహా పలువురు నేతల నివాళి**
**ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ : జూపల్లి కృష్ణారావు**
**గొప్ప ఆర్థికవేత్త.. దార్శనికుడు : దామోదర రాజనర్సింహ**
**దేశ అభ్యున్నతికి దారులు వేసిన నేత: జగ్గారెడ్డి**
**గాంధీభవన్‌లో మన్మోహన్‌కు నేతల నివాళులు**



**న్యూఢిల్లీ డిసెంబర్ 27 (అక్షరం న్యూస్)**
: మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అలా సాకారమైన తెలంగాణకు తానిప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నానని తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివ దేహానికి సీఎం రేవంత్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ సేవలను గుర్తు చేసుకున్నారు. "మన్మోహన్‌సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీతోపాటు దేశానికి తీరని లోటు. మన్మోహన్ తీసుకొచ్చిన లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ దేశాన్ని బలోపేతం చేశాయి. సమాచార హక్కు, విద్యాహక్కు, ఆహార భద్రత చట్టాలు, నరేగా, న్యూక్లియర్ డీల్ ఆయన ప్రవేశపెట్టినవే. తెలంగాణ రాష్ట్రాన్ని కూడా మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడే ఏర్పాటు చేశారు. ఆయన వల్ల ఈ దేశం ఎంతో ప్రగతి సాధించింది. ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ లోటు ఎవరూ భర్తీ చేయలేనిది. ఈ దేశం మన్మోహన్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాగా, సీఎం రేవంత్‌తోపాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కేవీపీ రామచంద్రరావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య

మిగతా 2లో..

## మన్మోహన్ సింగ్ కు కేటీఆర్ నివాళి



**న్యూఢిల్లీ డిసెంబర్ 27 (అక్షరం న్యూస్)**
న్యూ ఢిల్లీ –గొప్ప ఆర్థిక సంస్కర్త, మేధావి దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టీ.రామారావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావులు సందర్శించి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు

## మనోహ్మాన్‌సింగ్‌కు తెలంగాణతో ప్రత్యేక అనుబంధం

**న్యూఢిల్లీ డిసెంబర్ 27 (అక్షరం న్యూస్)**
భారత మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్‌కు తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలిపారు.



మిగతా 2లో..

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ డిసెంబర్ 27 (అక్షరం న్యూస్)**
ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆం క్వాష్ పిటిషన్‌పై విచారణ తెలంగాణ హైకోర్టులో వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. ఈరోజు (శుక్రవారం) ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు.



మిగతా 2లో..

## పోలీసుల ఆత్మహత్య.. అంతుచిక్కని మిస్టరీ

కామారెడ్డి, డిసెంబర్ 27: జిల్లాలో ముగ్గురి ఆత్మహత్యల కేసులో మిస్టరీ ఇంకా వీడలేదు. ఓ ఎస్సై, మహిళా కానిస్టేబుల్, ఓ యువకుడి ఆత్మహత్యలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మరణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుల సెల్ ఫోన్ డాటా, వాట్స్ ఆప్ చాటింగ్స్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. అలాగే ఈ ముగ్గురి బంధువులు, స్నేహితులను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విచారణ వాయిదా..




## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే.. స్థానికం నిర్వహించాలి

3న ఇందిరా పార్కు వద్ద భారీ సభ: ఎమ్మెల్సీ కవిత



## ఎస్సీ వర్గీకరణ వల్ల ఎవరికీ అన్యాయం జరగదు

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ



# మన్మోహన్ జీవితం స్ఫూర్తిదాయకం

తదితరులు మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించారు. దేశ రూపురేఖలను మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మన్మోహన్ గొప్ప ఆర్థికవేత్త, దార్శనికుడు అని మంత్రి దామోదర రాజనర్సింహ కొనియాడారు. మన్మోహన్‌తో తమ తండ్రి, దివంగత వెంకటస్వామికి మంచి అనుబంధం ఉండేదని ఎమ్మెల్యేలు జి.వినోద్, జి.వివేక్ అన్నారు.

దేశం విశిష్ట వ్యక్తిని కోల్పోయింది..

దేశం ఒక విశిష్ట వ్యక్తిని కోల్పోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి ఎంపీ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్‌ది అని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. అవినీతి మరక అంటని గొప్ప రాజకీయ నాయకుడు మన్మోహన్‌సింగ్ అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి కొనియాడారు. శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన మన్మోహన్ సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కాగా, తాను కాంగ్రెస్ ఓబీసీ కన్వీనర్‌గా ఉన్న సమయంలో తనకు మన్మోహన్‌సింగ్‌తో కలిసి పని చేసే అవకాశం దక్కిందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు గుర్తు చేసుకున్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి వీహెచ్‌తోపాటు పలువురు నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. వీరిలో

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు కుమార్ రావు, శోభారాణి, మెట్టు సాయికుమార్, లక్ష్మణ్ యాదవ్, చరణ్ కౌశిక్, బొల్లు కిషన్, సూర్య నాయక్, కోట నీలిమ తదితరులు ఉన్నారు. కాగా, మన్మోహన్‌సింగ్ మృతి నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వారం రోజులు సంతాప దినాలుగా పాటిస్తోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతోపాటు జనవరి 3వరకు టీపీసీసీ ఆద్వర్యంలో ప్రకటించిన అన్ని రాజకీయ కార్యక్రమాలను రద్దు చేసినట్టు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రకటించారు.

దార్శనికుడు మన్మోహన్: జగ్గారెడ్డి

దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో తన మేధస్సును ధార పోసి ఆర్థిక అభ్యున్నతికి దారులు వేసిన దార్శనికుడు మన్మోహన్‌సింగ్ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు నిజాయితీకి, నిబద్ధతకు నిలువుటద్దమని పేర్కొన్నారు. ఎదిగిన కొద్దీ ఎలా ఒదిగి ఉండాలో చాటి చెప్పిన మహనీయుడని, దేశ రాజకీయాల్లో అజాత శత్రువు అని కొనియాడారు. మన్మోహన్ మరణంతో దేశం ఒక గొప్ప ఆర్థిక పితామహుడిని, క్రమశిక్షణ కలిగిన నాయకుణ్ణి కోల్పోయిందన్నారు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు, విప్లవాత్మకమైన పథకాలు తీసుకొచ్చిన నేతగా మన్మోహన్ సింగ్ గుర్తుండిపోతారన్నారు. అటు కేంద్ర ఆర్థిక మంత్రిగా తర్వాత దేశ ప్రధానిగా ఆయన చేసిన్న సవలను దేశం ఎప్పటికీ మరిచిపోదని తెలిపారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

## మనోహ్మాన్‌సింగ్‌కు తెలంగాణతో ప్రత్యేక అనుబంధం

మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ నేతలు హాజరై ఘన నివాళులర్పిస్తారని అన్నారు. ఈ మేరకు కేసీఆర్ ఇవాళ(శుక్రవారం) ఓ ప్రతిక ప్రకటన విడుదల చేశారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీల బృందం హాజరుకానుందని చెప్పారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్

అమోఘమైన సేవలందించారని అన్నారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన తనకు వారితో వ్యక్తిగత అనుబంధం ఉందని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.

వారెంతో స్థిత ప్రజ్ఞత కలిగిన దార్శనికులు అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం మరువరానిదని అన్నారు. తెలంగాణ కోసం పోరాడుతున్న సమయంలో తనకు, బీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని మన్మోహన్ సింగ్ నింపారని గుర్తుచేశారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో తనకు వారందించిన సహకారం మరువలేనని కేసీఆర్ అన్నారు. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. వారికి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఎంపీలను ఆదేశించానని కేసీఆర్ తెలిపారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విచారణ వాయిదా..

నోటీసులు జారీ చేశారు. అయితే తన తండ్రికి గుండె ఆపరేషన్ కారణంగా విచారణకు హాజరు కాలేనని ఆయన పోలీసులకు సమాచారం అందించారు.

ఈ కేసులో కౌశిక్ రెడ్డితో పాటు 20 మంది అనుచరులను నిందితులుగా పోలీసులు చేర్చారు. సీఎం రేవంత్ రెడ్డి, ఐజీ శివధర్ రెడ్డి తన ఫోన్ టాప్ చేస్తున్నారంటూ ఫిర్యాదు చేయడానికి వచ్చిన

సమయంలో సీఐతో కౌశిక్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ కేసులో కౌశిక్ రెడ్డిని డిసెంబర్ 6న పోలీసులు అరెస్ట్ చేశారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరచగా.. ఆయనకు కోర్టు వెంటనే బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈనెల 27న మరోసారి వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. మాసబ్ ట్యాంక్ పోలీసుల ముందు హాజరుకావాలని ఆదేశించారు. అయితే తన తండ్రికి గుండె ఆపరేషన్ కారణంగా విచారణకు హాజరు కాలేనని ఆయన చెప్పడంతో.. విచారణ వచ్చే 6కు వాయిదా పడింది.

ఇక కౌశిక్ రెడ్డి అరెస్ట్ సమయంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారంటూ బీఆర్ఎస్ నేతఎర్రోళ్ల శ్రీనివాస్ పై కూడా కేసు నమోదైంది. ఈ కేసులో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. అనంతరం నాంపల్లి కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

## పోలీసుల ఆత్మహత్య.. అంతుచిక్కని మిస్టరీ

చెందిన సాయికుమార్ 2018లో ఎస్సై అయ్యారు. ప్రస్తుతం భిక్కనూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే 2014 బ్యాచ్‌కు చెందిన శృతి బీబీపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. శృతికి గతంలో వివాహం జరుగగా.. ఆ తరువాత విడుకులు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే సాయికుమార్, శృతికి మధ్య వివాహేతర సంబంధం ఉందనే ప్రచారం ఉంది. ఆ తరువాత శృతికి నిఖిల్‌తో స్నేహం ఏర్పడి అది ప్రేమకు దారి తీసిందని.. ఇరువురు పెళ్లి చేసుకోవాలని భావించినట్లు తెలుస్తోంది.

ఈ కేసులో ముగ్గురి పోస్టుమార్టం రిపోర్టులు కీలకం కానున్నాయి. ఇద్దరు పోలీసుల, ఓ యువకుడి ఆత్మహత్య రహస్యాన్ని చేధించేందుకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సదాశివనగర్ సీఐ సంతోష్, ఎస్సై రంజిత్‌లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు నిన్న ఉదయం 11 గంటలకు కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బైక్‌పై బీబీపేట నుంచి బయలుదేరినట్లు పోలీసులు గుర్తించారు. నిఖిల్ తన బైక్‌ను ఎక్కడ పెట్టాడనేది తేలాల్సి ఉంది. అలాగే ఎస్ఐ సాయికుమార్ భార్య వాంగ్మూలం కీలకంగా మారనుంది. ఇవాళ ఎస్ఐ సాయికుమార్ స్వగ్రామం మెదక్ జిల్లా కొల్చారంకు దర్యాప్తు బృందం వెళ్లి సమాచారాన్ని సేకరించనుంది. భిక్కనూరు, కామారెడ్డి, బిబిపేట, అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు సమీపంలోని హోటల్‌లలో సీసీ ఫుటేజ్‌లను దర్యాప్తు బృందం పరిశీలించనుంది. వారి ఆత్మహత్యకు కారణాలేంటి.. ప్రేమ వ్యవహారమా?..లేక వివాహేతర సంబంధమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

విషయం తెలిసిన సాయికుమార్ నిన్న మధ్యాహ్నం శృతి దగ్గరకు వెళ్లారని.. ఆ తరువాత శృతి, నిఖిల్, సాయి కుమార్ కలిసి అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువు వద్దకు వెళ్లినట్లు సమాచారం. అనంతరం వీరి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా.. క్షణికావేశంలో శృతి చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించగా.. ఆమెను కాపాడబోయి సాయికుమార్, నిఖిల్ కూడా చెరువులో దూకినట్లు పోలీసులు భావిస్తున్నారు. మొక్కలు, నాచు తీగల మధ్య చిక్కుకుపోయి సాయికుమార్, నిఖిల్ ఊపిరాడక చనిపోయి ఉంటారని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. వీరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. కాగా.. శృతి మొహంపై గాయాలు ఉన్నాయని సాయికుమార్, నిఖిల్ కలిసి తమ కుమార్తెను హత్య చేశారని ఆమె తల్లి ఆరోపిస్తోంది.

%కాగా.. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామ శివారులోని అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువులో దూకి ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల ఆత్మహత్య న్యూస్ వైరల్‌గా మారింది. మెదక్ జిల్లాకు

మొత్తానికి ఈ ముగ్గురి ఆత్మహత్యలు పోలీసులకు సవాల్ అని చెప్పుకోవచ్చు. అసలు ఎందుకు ఆత్మహత్యకు చేసుకున్నారు... వివాహేతర సంబంధమే కారణమా లేక మరేదైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. త్వరలో ఈ మిస్టరీని చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.

## సిఎంపిఎఫ్ ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

**కొత్తగూడెం డిసెంబర్ 27**



కొత్తగూడెం ఏరియాలో జిఎం ఆఫీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎం. కనకమ్మ సిఎంపిఎఫ్ కమిషనర్ అధ్యక్షతన సిఎంపిఎఫ్ ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎం. కనకమ్మ సిఎంపిఎఫ్ కమిషనర్ కు ఏరియా జనరల్ మేనేజర్ పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ సెటిల్మెంట్ లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని అలాగే ఏరియా నందు ఉన్న ఎటువంటి కారణాల చేతనైన పరిష్కారం/ సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎంపిఎఫ్ కార్యాలయంలో సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలపై అవగాహన మరియు పరిష్కార మార్గాలు తెలుస్తాయన్నారు.
అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన సి-కేర్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో చేయాలని అలా ప్రాసెస్ చేస్తున్నప్పుడు వస్తున్నా అవాంతరాలను గురించి చర్చించారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ రిఫండ్ మరియు పెన్షన్ అమౌంట్ ను త్వరితగతిన వారి యొక్క బ్యాంకులలో క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను సూచనలను సీఎంపిఎఫ్ కమిషనర్ సూచించారు. అలాగే కొత్త సీఎంపిఎఫ్ నామినేషన్ పత్రాలను మార్చడం జరిగిందని, మార్చిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఉద్యోగులకు అందజేయాలన్నారు. ఎవరైనా మార్చుకొని వారు ఉంటే వారు విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి యొక్క సీఎంపిఎఫ్ క్లెయిమ్ ను సి-కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపే ముందు వారి వివరాలను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్ లైన్ లో పొందుపరచి పంపాలని అన్నారు.

అలాగే ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచవలనని దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి యొక్క నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్ మరియు సీఎంపిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు మరియు సంబంధిత సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా, సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి చిరంజీవి, సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, మేనేజర్లు శ్యాంప్రసాద్, ఏం రామచంద్ర మురళి, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే. దేవదాస్, విజయ సందీప్, జి. సంఘమిత్ర, ఖలీల్, సిహెచ్ మౌనిక, ఆఫీసు సిబ్బంది సీనియర్ ఆసిస్టెంట్ వి. వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్ మరియు కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్ మరియు డిపార్ట్మెంట్ సంబందిత క్లారికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ కు కేటీఆర్ నివాళి

హైదరాబాద్ నుంచి శుక్రవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న వెంటనే వారు మన్మోహన్ సింగ్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించారు.ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి,పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.అధ్యాపకుడిగా, ఆర్థిక సలహాదారుగా,యుజీసీ ఛైర్మన్ గా, ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా,ప్రతిపక్ష నాయకుడిగా,ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన ఎనలేని సేవల్ని స్మరించుకున్నారు.దివంగత మాజీ ప్రధాని సింగ్ సతీమణి గురుశరణ్ కౌర్,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను కేటీఆర్, సురేష్ రెడ్డి,రవిచంద్ర, దామోదర్ రావులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇక రేపు జరిగే మన్మోహన్ సింగ్ అంతిమ యాత్రలో కేటీఆర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ ప్రతినిధుల బృందం పాల్గొననుంది.

## ఎస్సీ వర్గీకరణ వల్ల ఎవరికీ అన్యాయం జరగదు

**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్)**
అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వలన ఎవరికీ అన్యాయం జరగదన్నారు. బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న అధ్యక్షతన హైదరాబాద్‌లో నిర్వహించిన కళానేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంద కృష్ణ మాట్లాడుతూ.. మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అడ్డంకులను ఎదుర్కొనడానికి 'వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల'తో మాదిగల మండే గుండెచప్పుళ్లను వినిపించడానికి శ్రీకారం చుట్టామని ఆయన చెప్పారు.

ఫిబ్రవరి 3న నిర్వహించనున్న 'వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల' కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన కళానేతలంతా ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం కళానేతలు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే ఎమ్మార్పీఎసకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కూడా గజ్జె కట్టి గళం విప్పుతామని తెలిపారు. సమావేశంలో ప్రజా గాయని విమలక్క, మధుప్రియ, నల్గొండ గద్దర్, దరువు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే.. స్థానికం నిర్వహించాలి

**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్)**
"కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలి. ఈ హామీని పట్టించుకోకుండా ఎన్నికలకు వెళ్లాలని ప్రయత్నిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్రంలోని 40కి పైగా బీసీ కుల సంఘాల నాయకులతో కవిత సమావేశమయ్యారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో చేపట్టనున్న జనగణనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. 40 బీసీ సంఘాలతో తాను సమావేశం అయ్యింది ట్రైలర్ మాత్రమేనని, జనవరి 3న సినిమా చూపిస్తామని వ్యాఖ్యానించారు. బహిరంగ సభకు బీసీలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఐక్యత తెలియజేయాలని ఆమె కోరారు.

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు

అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు.
ఈ పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది.

ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## బీసీ బిల్లు కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీ పంపాలి

### జనవరి 6న అమరావతిలో బీసీ సభ: ఆర్ కృష్ణయ్య

బర్కత్‌పుర, డిసెంబరు 27 : పార్లమెంటులో బీసీ బిల్లు కోసం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు అఖిల పక్ష బృందాన్ని ఢిల్లీకి పంపి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏపీ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీ రిజర్వేషన్లను 27 శాతం నుంచి 56 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. క్రీమిలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 6న అమరావతిలో వేలాదిమందితో బీసీ సభ నిర్వహించి ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేషలను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మహిళలకు సాంకేతిక విద్య వృత్తి నైపుణ్యత అవసరం .. డా. కె.వి కృష్ణా రావు





ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని సమర్ధానం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ నేటితో ముగియడం తో ఈరోజు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి. కృష్ణారావు, సమర్ధానం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ అవసరమని ఇవి కలిగినప్పుడే మంచి సంస్థల్లో ఉద్యోగాన్ని సాధించవచ్చు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇలాంటి శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో విద్యార్థులకు సహకరించిన శిక్షణా కేంద్రం నిర్వాహకులను అధ్యాపకులను అభినందించారు . ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని భవిష్యత్తులో జరగబోవు పోటీ పరీక్షలు కంప్యూటర్ లో మాత్రమే జరుగుతాయని ప్రతి ఒక్కరికి కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని సమర్ధానం దివ్యాంగుల సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది మహిళలకు కంప్యూటర్ విద్యను అందించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టామని ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన శిక్షణా కేంద్రం నందు విద్యార్థులు మూడు నెలల శిక్షణను పూర్తిచేసుకుని 18 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఉద్యోగాలను సాధించారని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమాశంకర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లెపు అఖిల , కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ సతీష్ , అధ్యాపకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గాన కోకిల పురస్కారం అందుకుంటున్న మోదుగు గోవిందరావు..

### మోదుగు గోవింద్ కు గానకోకిల పురస్కారం...



ఖమ్మం/వైరా డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)


జిల్లాకు చెందిన సీనియర్ జానపద కళాకారుడు కవి, రచయిత మోదుగు గోవింద రావు కు శుక్రవారం గాన కోకిల పురస్కారం లభించింది. హుస్నాబాద్ పట్టణంలో రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవం లో మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సంస్థ నిర్వాహకులు మేకల చంద్రశేఖర యాదవ్, సుదర్శన్ మార్వాడి, రమేష్, కొమిరె వెంకన్న, సీతారాములు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని గోవిందరావు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గొంగళి , గజ్జ కట్టి తెలంగాణ ధూంధాం కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ సాధన కోసం పాదయాత్ర నిర్వహించి , రైలు రోకో, మిలియన్ మార్చ్, వంటావార్పు తదితర ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రం సాకారమైన తర్వాత తెలంగాణ సారధి ఉద్యోగం రాకపోయినప్పటికీ చెలించకుండా సొంతంగా ప్రైవేటు కళా ప్రదర్శనలలో పాల్గొంటూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కళనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న మోదుగు గోవిందరావు కు ఈ పురస్కారం లభించింది. గాన కోకిల పురస్కారం అందుకున్న మోదుగు గోవిందరావు ను జిల్లా కు చెందిన పలువురు కళాకారులు , సాహితీవేత్తలు , ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

# దేశం గొప్ప ఆర్థిక వేత్త ను కోల్పోయింది..

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం..

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)



ఖమ్మం :భారత దేశ మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత గౌరవనీయులైన నేతల్లో ఒకరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మృతి బాధాకరమని పేర్కొంటూ గురువారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు రెండు పదవీ కాలాల్లో భారత ప్రధానమంత్రిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలోనూ... ఆయన ఆర్థిక నిర్ణయాలు

దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయని తెలిపారు. అలాంటి మహనీయున్ని దేశం ఈరోజు కోల్పోయిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ...

### రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్
### ఖమ్మం రూరల్, నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న...
### ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు.శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు.ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు.



ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానికి కాంగ్రెస్ నేతల ఘన నివాళి



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 27(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడన్నారు. ఆర్థిక మంత్రిగా, పదేళ్ల ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి గట్టెక్కించారని, దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ జక్కుల అనిల్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా , పిడిశెట్టి కనకయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్, ఆదరి రవీందర్, పొన్నాల మురళి, ప్రెస్ కొమురయ్య , గూళ్ల పూర్ణచందర్,మాడుగుల గోపి, ఎదులాపురం తిరుపతి , గనబోయిన కొమురయ్య, దొండ ఐలయ్య, చింతరాజు, మండల మహేందర్, భాస్కర్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, శారద, అన్నపూర్ణ, స్రవంతి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోగుల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు చిట్కూరి అనిల్, గుడిగందుల రాజు, ఆదరి రాజేందర్, బొల్లంపల్లి రంజిత్, మాడుగుల అమర్, రోడ్డ అజయ్, కొమ్ముల రవీందర్, సిగ బాబు, మేక వెంకన్న, బొల్లంపల్లి ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘా లక్ష్యం

### ఇంచార్జి ప్యాక్స్ చేర్మెన్ మేరుగు రాజేశం గౌడ్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -27(అక్షరం న్యూస్ )

రైతుల ఆదాయ అభివృద్ధి లక్ష్యంగా సహకార సొసైటీ పనిచేస్తున్నదని ఇన్చార్జి చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ముస్తాబాద్ మండలము పోతుగల్ సహకార సొసైటీ కార్యాలయంలో సీఈవో కృష్ణతో కలిసి, మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ వరి ధాన్యాన్ని సొసైటీ పరిధిలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 1,24,300 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు జరిగిందని, రైతుల ఆర్థిక అవసరాల కోసం స్వల్పకాలిక రుణాలు.12.48 కోట్లు, దీర్ఘకాలిక రుణాలు.13.66 కోట్లు, బంగారంపై రుణాలు 1.40 కోట్లు, చిరువ్యాపార రుణాలు.8.58 లక్షలు, వ్యక్తిగత రుణాలు.5.77, వాహన రుణాలు12.63, మార్టిగేజ్ రుణాలు.53.79 లక్షలు అందజేయడం జరిగిందన్నారు సహకార సంఘం ద్వారా నాణ్యమైన సేవలు రైతులకు అందజేస్తున్నామని వారికి అవసరమైన అన్ని రుణాలు ఇవ్వడంలో సహకార బ్యాంకు ముందుంటుందని తెలిపారు.రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో సహకార సంఘము డైరెక్టర్లు పాల్గొన్నారు

# రఘునాథపల్లి లో జోరుగా టి,టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )

డిసెంబర్ 27:టి టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడం కొరకు వడివడిగా అడుగులు వేస్తూ ఉమ్మడి వర%శీ%గల్ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతు న్నట్టు టి,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్ర బాబు)అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోను బస్టాండ్ సమీపంలో టి,టిడిపి పార్టీ మండలాధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన టిడిపి పార్టీ అనతి కాలంలోనే తెలుగు ప్రజల మన్ననలు పొంది పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టి పేద ప్రజల కొరకు రూపాయి కిలో బియ్యం,పేదలు ఉండటానికి పక్కా ఇల్లు, మహిళ సాధికారత పేరుతో మహిళలకు సమాన హక్కులు కల్పించుట,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి, విద్యా,వైద్యం,టెక్నాలజీకి పెద్దపీట వేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్ అంబాసిడర్ గా మార్చింది టిడిపి పార్టీ హయాంలోనే అని అయన గుర్తు చేసారు.మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడానికి చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం మహిళలకు బ్యాంకు ద్వారా రుణాలను అందించె విదంగా ప్రోత్సహించి మహిళల ఆర్థిక పురోగతికి బాటలు వేసింది టిడిపి పార్టీయే అన్నారు.పటేల్, పట్వారి వ్యవస్థను రూపుమాపి, మండల వ్యవస్థను ఏర్పాటు చేసింది కూడా టిడిపి పార్టీయే అన్నారు.ప్రజల కొరకు పరితపించే టిడిపి పార్టీలో చేరడానికి అత్యధి కంగా యువత ముందుకు వస్తున్నట్టు అయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల మల్లేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జహంగీర్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మగొని నరసయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు,టిడిపి పార్టీ జిల్లా నాయకులు బస్వాటి కొమరాజి, బస్వాటి తానాజీ, అడ్డూరి శ్రీనివాస్,గండికోట యాదగిరి, మధుసూదన్, ఉపేందర్, యాదగిరి,టీడీపీ మండల నాయకులు లక్ష్మీనా రాయణ,మల్లేష్,రవి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతితో భారత దేశానికి తీరని నష్టం ఐలయ్య యాదవ్

ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 27(అక్షరం న్యూస్)

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారతదేశ ఆర్థిక చరిత్ర ను కీలక మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి భారతదేశంలో ఎంతో నష్టమని అన్న మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు తీసుకువచ్చిన మన్మోహన్ సింగ్ ఒకరు అని కొనియాడారు

రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ చైర్మన్ గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు అని మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది అని ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి అని మన్మోహన్ సింగ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అని అన్నారు...

స్థానిక నాయకులతో కలిసి కోవతులతో నివాళి అర్పించారు...

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం కోమరయ్య ,గాజుల శివశంకర్, కందుల అశోక్, పల్లపు కొమురయ్య, గాజుల సురేష్, బండారి చెంద్రయ్య, గుడి సాధాకర్ రెడ్డి, కర్మా మోహన్ రెడ్డి, గాజుల ఉపేందర్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, జంగా శ్రీనివాస్, బొబ్బల తిరుపతి రెడ్డి, మేర శంకరయ్య తదితరులు పాల్గొన్నారు



# గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలోపేద విద్యార్థులకు దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్లు అందజేత..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)

మండల పరిధిలోని పాలడుగు,గొల్లెనపాడు గ్రామాల్లోని జిఎస్ఎస్ డేకేర్ సెంటర్ల లో చదువుకుంటున్న సుమారు 160 మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి తాడేపల్లి మానస చేతుల మీదుగా దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ వైస్ సర్పంచ్ గుండెపోగు జాన్,సెంటర్ల ఇంచార్జు మోదుగు వినోద్ కుమార్, గంజి రోజమ్మ, సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణారెడ్డి, సుందర్ రావు, టీచర్లు నవీన్ కుమార్,మహబూబ్ బి,మణి, బేబీ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి -ఎస్సై దీకొండ రమేష్.

ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 27(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, అనంతరం వాహనదారుల నుండి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు,ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దోపిడి పాలనపై పోరాటం చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉంది

## తాండ్ర సదానంద

ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 27అక్షరం న్యూస్)

ఈ దేశంలో దోపిడి పాలనపై పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓదెల మండల కేంద్రం లో శుక్రవారం రోజున ఎర్రజెండాను ఓదెల మండల కార్యదర్శి కోడెం స్వామి అధ్యక్షతన తాండ్ర సదానందం జెండా ను ఎగురవేశారు అనంతరం సీనియర్ నాయకులు ఆది మధుసూదన్ రావు మాజీ సర్పంచ్ మరియు ఈరవేణి శంకరయ్య మాజీ ఎంపీటీసీ మరియు షామ మోహన్ పార్టీ సీనియర్ నాయకులు. తుమ్మల బాపు పార్టీ సీనియర్ నాయకులు. ఓజ్జీత్తుల శంకర్.. కు 100 సంవత్సరాల సందర్భంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు అనంతరం సదానందం మాట్లాడుతూ,దేశ స్వాతంత్రంకోసం బలిదానాలు చేసి అనేక పోరాటాలు నిర్వహించిన పార్టీ, త్యాగాలకు నిలయమైంది సిపిఐ మాత్రమే నని సిపిఐ అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం పేదవాడి రాజ్యం రావాలని, కులాలకు, మతాలకతీతంగా సమసమాజ స్థాపనకై నిత్యం ప్రజల చైతన్యం చేస్తున్న పార్టీ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం స్వరాజ్యం కావాలని ఎలుగెత్తి చాటిందని, దున్నేవానికి భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని దేశవ్యాప్తంగా పేదలకు భూమి పంచిన చరిత్ర సిపిఐ దేనని అన్నారు. సిపిఐ ఆద్వర్యంలో జరిగిన భూ పోరాటాల్లో లక్షలాది మంది పాల్గొన్న చరిత్ర ఉందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరీకీ వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా నైజాం రాజ్యంలో దొరల గడీలను కూలదోసి గ్రామాల్లో ప్రజాస్వామ్యంను కాపాడుట కోసం 3000 గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాలు భూమిని



పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకుల బలిదానంతో ఈ ప్రాంత స్వేచ్ఛ వాయువుల కోసం రక్త తర్పణము చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పూట చరిత్రను నేటి తరానికి అందించేందుకు పాఠ్యాంశాలలో చరిత్ర చేర్చాలని, నాటి అమరుల స్ఫూర్తి తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయంపై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు ప్రశ్నించే గొంతుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅఖిల భారత యువజన సమాఖ్య (%ూ౯ఖీ%) జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మానస్ కుమార్.ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి మండల సహాయ కార్యదర్శి. పల్లె గట్టయ్య జిల్లా సమితి సభ్యులు. సూత్రల స్వామి ఓదెల గ్రామ శాఖ కార్యదర్శి. హరిపురం తుమ్మల సదయ్య. రామడుగు వెంకటేష్. తుమ్మల బాపు. ఈరవేణి సమ్మయ్య. పెనుకుల శ్రీనివాస్

# గుల్బర్గా లోని శ్రీ ఖాజా బందేనవాజ్ దర్గాను దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 27 / అక్షరం న్యూస్

శుక్రవారము గుల్బర్గా లోని ఖాజా బందెనవాజ్ దర్గాను దర్శించుకుని చాదర్ సమర్పించి మొక్కులు చెల్లించుకున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,డీలర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి ,శేఖపూర్ మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి పెద్దేముల్ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, స్థానిక గుత్తేదారు మాధవ్ రావ్ తదితరులు ఉన్నారు.

# మహిళహత్యకేసులో నిందితుడికి యావజ్జీ వశిక్ష

## జిల్లాఎస్పీ : సింధుశర్మ

కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ డిసెంబర్ 27/ అక్షరంన్యూస్:మహిళను మతమార్చి ఆభ రణాలు దొంగలించిన నేరస్తుడికి న్యాయ స్థానం శుక్రవారం జీవిత ఖైదీతో పాటు 20 వేలరూపాయల జరిమానా విధించింది జి ల్లాఎస్పీ సింధు శర్మ తెలిపిన వివరాల ప్రకా రం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన షేర్ల శివరాములు తండ్రి నారాయణ (28) హైద రాబాద్ లో పనిచేసుకుంటూ జీవనం సాగి స్తున్నాడు తండ్రి మృతి చెందడంతోతల్లి సు జాత(55)ఒంటరిగా ఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని తన సొంతఇంట్లో ఉంటుంది తేదీ 10 -12- 2022న బంధువుల ఇంట్లో ఫంక్ష న్ ఉండడంతో ఆయన బాన్సువాడకు వ చ్చాడు బాన్సువాడనుండి ఎల్లారెడ్డిలో ఉం టున్న తల్లితో మాట్లాడదామని తల్లికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు పలుమార్లు ఫోన్ చేసినాలిఫ్ట్ చేయకపోవడంతో అను మానంతో సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి తల్లిగొంతుపై బలమైనగాయమై మెడ లో ఉన్న బంగారుఆభరణాలులేకుండా వి గత జీవిగా పడిఉంది ఎవరో గుర్తు తెలియ ని వ్యక్తులు తల్లి ఆభరణాలను దొంగిలించి హత్య చేశారని గ్రహించిన ఆయన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడుదర్యాప్తులో భాగంగా పోలీసులు గంగుల శ్రీనివాస్ అలి యాస్ డీజే శ్రీనును నిండితుడిగా గుర్తించా రు ఆర్థిక కష్టాలతో ఇబ్బందిపడుతూడబ్బు సంపాదనకోసంపక్కింట్లోఒంటరిగా నివసిం చేసుజాతను లక్ష్యంగాచేసుకునిఆమెనుహ త్య చేసినట్లువెల్లడైందినిందితుడు మద్యం సేవించిసుజాతనుహత్యచేసిఆమె మెడలో ని రెండుతులాల పుస్తెలతాడుతులంబంగా రు గుండ్లను దోచుకున్నాడు పోలీసులు సా క్ష్యాలు సమర్పించికేసును కోర్టులో రుజువు చేశారు న్యాయమూర్తి సిహెచ్ విఆర్ఆర్ వర ప్రసాద్ నిందితుడికి జీవిత ఖైదు రూ 20,000 జరిమానావిధిస్తూ తీర్పునిచ్చారు

అభినందించిన జిల్లా ఎస్పీ సింధు శర్మ

కేసు విచారణలో సమర్థంగా పనిచేసిన ఎ ల్లారెడ్డి సీఐ శ్రీనివాస్ ఎస్ఐ గణేష్ ప్రస్తుత సీఐ రవీంద్ర నాయక్ ఎస్ఐ బి మహేష్ కో ర్టు లైజనింగ్ ఆఫీసర్ టి మురళి కోర్టు కాని స్టేబుళ్లు సాయిలు ప్రసాద్ గౌడ్ కేసు తరఫు న వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్ లను జిల్లా ఎస్పీ సింధు శర్మ అభినం దించారు



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నాయకుల ఘననివాళి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 27/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళు లు అర్పించారుశుక్రవారం ఉదయం పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మునిసిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్ మండలకాంగ్రెస్ అధ్యక్షు డు కురుమ సాయిబాబా మాజీ మున్సిప ల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ల ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగావారు మాట్లా డుతూ ఆయన మరణందేశానికి తీరని లో టని దేశంగొప్పఆర్థికవేత్తను కోల్పోయింద ని అన్నారు 1991లో భారత ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన దేశ ఆర్థిక సంస్కరణల కు బాటలు వేసి భారత ఆర్థిక వ్యవస్థను బ లపరిచిన గొప్ప నాయకుడని కొనియాడా రుఈకార్యక్రమంలోమాజీ జెడ్పిటిసిసామెల్ మాజీ ఏఎంసి చైర్మన్ వెంకట్ రెడ్డిమాజీ సొ సైటీ చైర్మన్ సాయిలు తిమ్మారెడ్డి మాజీ స ర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్ అల్లం శ్రీను నాయకులు విద్యాసాగర్ పోచ య్య మైనారిటీ నాయకులు అజర్ ఖాద్రి స య్యద్ గఫార్ ఇంతియాజ్ తదితరులు కా ర్యకర్తలుపాల్గొన్నారు

# వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**-108 కలశాలతో అయ్యప్పకు ప్రత్యేక అభిషేక పూజలు**

**-అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన వేంకటేశ్వర- మణికంఠ ఆలయం**



చొప్పదండి/కరీంనగర్, డిసెంబర్ 27(అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర-మణికంఠ ఆలయ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భాష్యం శ్రీనివాస్ గురుస్వామి, ఆలయ ప్రదాన అర్చకుడు పోలోజు చరణాచార్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా నిర్వహించారు.ఆలయంలో గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. భాష్యం శ్రీనివాస్ స్వామి అయ్యప్ప మాలధారణ ప్రత్యేకత, అయ్యప్ప జీవిత చరిత్రను వివరించి ఈ సందర్భంగా ఆయన పాడిన అభిషేకం పాటలతో పాటు అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.108 కళశాలతో అయ్యప్ప స్వాములందరూ ఆ హరిహార పుత్రుడికి జలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదునె ట్టాంబడిపై 18 కలశాలకు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి, మహాపడి ముట్టించారు.నూతనంగా ఏర్పాటు చేసిన అన్నదాన ట్రస్టు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ పూజలో అయ్యప్ప స్వాములు, భక్తులు,తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు...కోనింటి మాణిక్ రావు.



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 27 / అక్షరం న్యూస్

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోట అని జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు ,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో డాఎం. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పుల మల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ,చైర్మన్ ,బి అర్ ఎస్ నాయకులు మాట్లడుతూ,మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని,భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం,సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,

సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,ఎస్టీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు హీరు రాథోడ్ ,మాజి సర్పంచ్ విజయ్, బి అర్ ఎస్వీ అధ్యక్షులు రాకేష్,నాయకులు ముర్తుజా, గణేష్, చంద్రయ్య,రాథోడ్ భీమ్ రావ్ నాయక్,అశోక్ రెడ్డి ,అలి, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన యువ నాయకులు అబిలాష్ రెడ్డి



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝురాసంగం / డిసెంబర్ 27 / అక్షరం న్యూస్

అనారోగ్యాలకు గురై ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అభిలాస్ రెడ్డి అన్నారు. ఝురాసంగం మండలం మేద పల్లి గ్రామానికి చెందిన బంటు వీరన్న ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 36000 రూపాయల చెక్కును నారాయణఖేడ్ ఎమ్మెల్యే సహకారం తో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అబిలాష్ రెడ్డి మాట్లాడుతూ బంటు వీరన్న వైద్యం ఖర్చుల కోసం నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి ని సంప్రదించగానే వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి ని మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఇట్టి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి పండరి రెడ్డి, శేఖర్ మజర్ పరమేశ్వర్ ముజిబ్ ఖైరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింఘ్ కి ఘన నివాళి



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 27 (అక్షరం న్యూస్ )

రామడుగు మండలం యువజన కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు దేశరాజ్ పల్లి లో ఘననివాళులు అర్పించారు.శుక్రవారం రోజు రామడుగు మండలం దేశరాజ్ పల్లి గ్రామంలో మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి దేశ్‌రాజ్ పల్లి గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు ఆయన ప్రధానిగా ఎన్నో సంస్కరణలు తీసుకోవచాడని,ప్రజలకు ఎంతో మేలు చేసినారని,ఆయనకు, ఆయన కుటుంబానికి దేశ్‌రాజ్ పల్లి గ్రామం తరఫున ప్రగడ సానాభూతి తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమ్మిరిశెట్టి సుధాకర్, పూదరి సంపత్, గాండ్ల తిరుపతి, ఔదరి పెద్ద హనుమాన్లు, చిన్నా హనుమాన్లు, జక్కుల నంబయ్య, గుగ్గిల లక్ష్మణ్, ఉప్పు జనార్ధన్, ఔదరి రామయ్య, అమీరిశెట్టి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దుర్గా భవాని ఆలయ మొదటి వార్షికోత్సవము

చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని దుర్గామాత భవాని ఆలయ వార్షికోత్సవము ను ఘనంగా నిర్వహించారు.

బుధవారం రోజున ఆలయ మొదటి వార్షికోత్సవమును నిర్వహించారు. ఈ వార్షికోత్సవము లో చొప్పదండి పట్టణం లోని అన్ని కుల సంఘాల పెద్దలు, సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# సీఏ తుది సంవత్సరం ఫలితాలలో ఆల్ ఇండియా లెవెల్ 37 ర్యాంకు సాధించిన విద్యార్థిని లిఖితను సన్మానించిన శాసనసభ్యులు మాణిక్ రావు



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 27 / అక్షరం న్యూస్

ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా సంస్థ నిన్న విడుదల చేసిన సీఏ తుది ఫలితాలలో దేశస్థాయిలో 37 వ ర్యాంకు సాధించిన జహీరాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారస్తుడు చిద్రి ఉమా %ఒ% హనుమాన్ గుప్తా దంపతుల కుమార్తె చిద్రి లిఖిత కి శాసనసభ్యులు మాణిక్ రావు క్యాంపు కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు , దేశస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జహీరాబాద్ కి గర్వకారణమని శాసనసభ్యులు అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. జహీరాబాద్లో సిఏ కోర్సుపట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు తన వంతు సహకారం అందించాలని లిఖితకు కోరారు.. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నామ రవి కిరణ్ ,తులసీదాస్ వ్యాపారస్తులు నీలా రాజ్ కుమార్,చిద్రి లక్ష్మణ్,లిఖిత తండ్రి హనుమాన్ పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్లో తనిఖీ చేసిన స్థానిక ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ డిసెంబర్ 27 (అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ పట్టణంలోనిసాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ (ఎ)కలెక్టర్ బంగ్లా, మోనప్ప గుట్ట.విద్యాభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ పట్టణం, మోనప్ప గుట్ట, కలెక్టర్ బంగ్లా వద్దనున్న సాంఘిక సంక్షేమ బాలికల (ఎ) హాస్టల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు వార్డెన్ మాధవి ని అడిగి హాస్టల్ లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల అండగా ఉంటుందని, ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని మంచిగా చదువుకొని, జీవితంలో స్థిరపడాలని ఆయన సూచించారు. మన మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ విద్యాలయాలలో, సాంఘిక సంక్షేమ హాస్టల్ లను , గురుకుల పాఠశాలలను అన్ని రకాల మౌలిక సదుపాయాలను ప్రభుత్వం అందించేందుకు కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. హాస్టల్లో చదివే విద్యార్థులు తప్పకుండా వార్తాపత్రికలు చదివే అలవాటు చేసుకోవాలి అని ఆయన సూచించారు. జనరల్ నాలెడ్జ్ ఉంటేనే పోటీ పరీక్షలలో విజయం తథ్యం అని, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం అందరూ తయారు కావాలని, పోటీ పరీక్షలకు తయారు అయ్యే వారికోసం పుస్తకాలు , డిజిటల్ బోర్డు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం బిసి బాలికల హాస్టల్ ను సందర్శించి విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మీకు కావాల్సిన అన్ని సౌకర్యాలు సమకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కౌన్సిలర్ ఖాజా పాషా, మండల ఓబిసి చైర్మన్ రాజు గౌడ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, హాస్టల్ వార్డెన్ మాధవి, బిసి హాస్టల్ వార్డెన్ బందెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన ముస్తాబాద్ కాంగ్రెస్ శ్రేణులు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -27(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాన మంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలకు బాధ్యుడు వారి మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఒకరుఅన్నారు రాజ్యసభ సభ్యుడిగా వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా ఆర్థిక శాఖ ప్రధాన సలహాదారుగా..మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావని కొనియాడారు దేశంలో పేదరికాన్ని నిర్మూలించడానికి సేవలందించారని, ఆయన కలకాలం ప్రజల గుండెల్లోస్థిర స్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆయన ఆశయాల కోసం మనమంతా ముందు ఉండాలని పిలుపునిచ్చారు 1991 లో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణలు చేసి గొప్ప పేరు సంపాదించారు అన్నారు2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశంలో ఎన్నో సంస్కరణలు చేసి ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చారు అని కొనియాడారుఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి

### ... మాజీ ఎంపీ నామ సంతాపం

**వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ ..మాజీ ఎంపీ నామ**

**భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు మన్మోహన్ సింగ్ ..మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. 15వ లోక్ సభ లో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా ఉన్న సమయం లో పలు విషయాలు పైన మన్మోహన్ సింగ్ ను నేరుగా కలిసి చర్చించడం తో పాటుగా, లేఖలు రాయడం జరిగిందన్నారు. 2010 లో తీవ్రమైన జల్, కీలా తుఫాను వలన అకాల వర్షాలు పడి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వరి, పత్తి పంటలు దెబ్బతింటే ఆ రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని లేఖ రాయడం తో పాటు, ప్రధాన మంత్రి సహాయనిధి ద్వారా ఉమ్మడి జిల్లాలో పలువురికి వైద్య ఖర్చులు కింద ఆర్థిక సహాయం మంజూరు చేయించడం జరిగిందన్నారు. నాడు టీడీపీ అధినేత చంద్రబాబు రైతులు కొరకు దీక్ష చేస్తుంటే ఈ విషయమై మన్మోహన్ సింగ్ ను కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఆయన హాయంలోనే లోక్ సభ లో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాను తొలి ఓటు వేసాను అని, అంతే కాకుండా అనేక మార్లు వివిధ సుస్యలు పైన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు. ఈ కష్టకాలంలో కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "మన్మోహన్ సింగ్ జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి చిరస్మరణీయంగా నిస్తుంది" అని నామ అన్నారు.

# వైరా మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ

### సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ...ఆవిష్కరించిన... వర్తక సంఘం నేత వనమా విశ్వేశ్వరరావు





**ఖమ్మం/వైరా డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

వైరా మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం2025 క్యాలెండర్ ని గురువారం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు , గజ్జల కృష్ణమూర్తి, కొణతాలపల్లివెంకట సుబ్బారావు, నూకల ప్రసాద్ రావు, వైరా మండలమహాసభ అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్, కొల్లా రాంబాబు, సముద్రాల మురళీకృష్ణ, కటకం శివకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ వైరా పట్టణ అధ్యక్షులు ధారా వెంకటకృష్ణ, జల్లా అవినాష్ ,కొణతాలపల్లి నగేష్, మెంబర్షిప్ చైర్మన్ మిట్టపల్లి విజయకుమార్ పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధాన ప్రతులు దగ్ధం..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మార్కెటింగ్ దగ్ధం చేసి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ నూతన మార్కెటింగ్ విధానం వల్ల ఇప్పటివరకు దేశంలో అనేక ప్రాంతాల్లో వారి ఉత్పత్తులను సంతల్లో అమ్ముకునే అవకాశం ఉందని ఈ సంతల్లోకి అగ్రి బిజినెస్ ద్వారా ఆన్లైన్ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చే పద్ధతులకు అవకాశం కల్పించిన ఈ నూతన మార్కెటింగ్ విధానం వల్ల అనేక మంది ఉపాధి కోల్పోతారని ఉత్పత్తుల్లో కల్తీ జరిగే అవకాశం ఉందని అనేకమంది ఆదివాసీలు గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన ఉత్పత్తులను సంతల్లో తీసుకువచ్చే అమ్ముతుంటారు అవి తక్కువ ధరలలో ప్రజలు కొనుగోలు చేయటం జరుగుతుంది నూతన మార్కెటింగ్ విధానం వల్ల వారాంతపు సంతలు కనుమరుగయ్యే ఈ విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో వెనక్కి తీసుకునే వరకు పోరాటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వర రావు, చల్లా నాగేశ్వరరావు, పులి వెంకట నరసయ్య, ఇంటి రాంబాబు, చాపల కృష్ణయ్య, కటికి జగన్నాధ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షురాలుగా రజిత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 27 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం మధ్యాహ్న భోజన కార్మికుల నూతన కమిటీని శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా గొల్లపల్లిరజిత,మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల వరలక్ష్మి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షురాలు సిద్ధ శైలజ, సహాయ కార్యదర్శి ముత్తెర వేణి సంజన, అకౌంటెంట్ బెల్లంకొండ విజయ లను ఏకగ్రీవంగా ఎన్ని కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, ముత్తెర వేణి సంజన, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 23 అక్షరం న్యూస్:**



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ అన్నారు.. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని..దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు.నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.

## తుర్కపల్లి లో ఉచిత వైద్య శిబిరం





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -27(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో అశ్విని ఆసుపత్రి ఎల్లారెడ్డి పేట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 88 మంది పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జి. అభినయ్ తెలిపారు.ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ ఆరోగ్య స్థితిగతులపై పరీక్షాలు నిర్వహించుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని అన్నారు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని తమ ఆరోగ్య పరిక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికి సహకరించిన వారికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్. గ్రామస్తులు పాల్గొన్నారు

## మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 27:**

దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన సంస్కరణల రూపశిల్పి, ఆర్థిక మార్గదర్శి భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అస్తమయం దేశానికి తీరని లోటు అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.బాషమియా, రఘునాథపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కడారి రవి, నాయకులు పేర్ని రవి. మినుముల వెంకట రెడ్డి, చీమలపాటి రవిందర్, బిర్రు మదు. అరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్. ఇ బ్రహీం పాష, యాద రాములు, శాడకుమార్, కరుణాకర్. ఎడ్ల భాస్కర్, శివప్రసాద్, రంజిత్, ఐలమల్లు, ఎండి అఫ్జల్, స త్రాసి శ్రీనివాస్, కడారి మహేందర్. వెంకటనర్సు, చంద్రయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కంచనపల్లి గ్రామం లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్గ్రామశాఖ అధ్యక్షుడు లోనే సోమాజీ, ఓరుగంటి మనోహర్ పాల్గొన్నారు.

## సీకే న్యూస్ రిపోర్టర్ విజయ్ కు పితృవియోగం...

### - గుండెపోటుతో కొత్తపల్లి సుందరయ్య మృతి...

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**



తల్లాడ మండల సీకే న్యూస్ రిపోర్టర్ కొత్తపల్లి విజయ్ తండ్రి కొత్తపల్లి సుందరయ్య(57) శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు. ఉదయం గుండెపోటు రావడంతో ఖమ్మంలో ఆసుపత్రికి తరలించగా అక్కడ తుది శ్వాస విడిచారు. సుందరయ్య తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామ పంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు పంచాయతీ కార్మికుడిగా పనికి వెళ్లే ఆయనకు గత రెండు, మూడు రోజులుగా అస్వస్థత కు గురికావడంతో ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స అందించారు. మరోసారి రావటంతో ఆయన ప్రాణాలు విడిచారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే సుందరయ్య మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటిస్తున్నారు.

# సమ సమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

### కమ్యూనిస్టు పార్టీలు ఒకే వేదికపైకి రావాలి
### వామపక్ష ప్రగతిశీల శక్తులు ఏకమై పోరాడాలి
### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 27(అక్షరం న్యూస్):** దేశ స్వతంత్రానికి ముందు బలహీన వర్గాలపై పెత్తనం, వెట్టి చాకిరి, బానిసత్వంతో మగ్గుతున్న రోజుల్లో మార్క్సిజం లెనిన్ సిద్ధాంతాల మీద సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించబడిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీపీఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో స్థాపించబడి పేద వర్గాల కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిందన్నారు. 1925లోనే ఆర్ఎస్ఎస్ పుట్టిందని, ఆ సంఘం దేశంలో ఏనాడూ కూడా స్వతంత్రం కావాలని పోరాటం చేయలేదన్నారు. దేశానికి స్వతంత్రం కావాలని పోరాటాలు చేసి త్యాగాలు చేసి సర్దార్ భగత్ సింగ్, రామ్ దేవ్, సీతా రామరాజు వంటి అనేక మంది త్యాగాల పునాదుల మీద స్వాతంత్రం వచ్చిందన్నారు. తెలంగాణలో 4500 కమ్యూనిస్టులు ప్రాణాలు పోగొట్టుకొని 10 లక్షల ఎకరాలు భూమిని పంచి దున్నేవాడికి భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేసిందన్నారు. సహ పంక్తి భోజనాలు, అంటరానితనం నిర్మూలన కొరకు పోరాటాలు చేసి, సమ సమాజ నిర్మాణం కొరకు పోరాటం కమ్యూనిస్టుల సొంతం అన్నారు. ఇప్పటికీ నూరేళ్లు నిండిన అధికారం రాలేదని రకరకాలు మాట్లాడుతున్నారని, ఇప్పటికి కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు ఎండగడుతున్నది కూడా కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. కమ్యూనిస్టు పార్టీ వామపక్షాలు చీలిపోయినందువల్ల ఉద్యమం బలహీన పడిందన్నారు. దారులు వేరైనా అందరి లక్ష్యం ఒకటే సోషలిజం సమ సమాజ నిర్మాణ లక్ష్యమన్నారు. పీపుల్స్ వార్ గ్రూప్, మావోయిస్టు, జనశక్తి అన్న అందరి లక్ష్యం సమ సమాజ నిర్మాణం వర్గ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడమేనన్నారు. కాంగ్రెస్ అయిన, మిగతా లౌకిక పార్టీలైన కలిసి వామపక్ష ప్రగతిశీల శక్తులు ఒక్కటైతే తప్ప బిజెపి ఎన్డీయే ఎండగట్టలేమన్నారు. సిపిఐ ప్రధానంగా మావోయిస్టు, ఇతరులు కానీ ఇతర పార్టీ అందరూ పునరాలోచించుకొని ఒక వేదిక పైకి వస్తే ప్రజలందరూ ఆకర్షితులవుతారని అన్నారు. దేశానికి భవిష్యత్తు కమ్యూనిస్టు పార్టీనే ప్రజలు నమ్ముతున్నారన్నారు. కమ్యూనిస్టు శక్తులందరూ ఐక్యమై ఒకే



వేదిక మీదకు రావాలని నూరేళ్ల సందర్భంగా తెగించి ఉద్యమాలు చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీపీఐ జిల్లా సమితి సభ్యులు మంచాల తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్, రమాదేవి తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్

### మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన..మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

భారతదేశ ఆర్థిక సరళీకరణ రూపశిల్పిగా, డాక్టర్ సింగ్ సవాళ్లను అవకాశాలుగా మార్చి, ఆధునిక, స్వావలంబన భారతదేశానికి పునాది వేశారని, భారతదేశం ఒక రాజనీతిజ్ఞుడిని కోల్పోయింది, కానీ అతని వారసత్వం తరాలకు స్ఫూర్తినిస్తుంది,ఆయన ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు శ్లాఘనీయం..

### – మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి



**ఖమ్మం /వైరా డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అని. మన్మోహన్ సింగ్ మన దేశానికి అందించిన సేవలు శ్లాఘనీయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చ%శీ%ద్రావతి అన్నారు. వివిధ హెూదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయిందని అమె అన్నారు. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించారు.. అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారని అన్నారు.2004 - 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారని, 1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారని తెలిపారు.భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు..దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి అన్నారు. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు. ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరిందని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారని ఆమె గుర్తు చేశారు.. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం – అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు.దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు.అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే అని చెప్పారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారని తెలిపారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి ఘన నివాళులు అర్పించారు..

## భారత మాజీ ప్రధాని డాక్టర్ శ్రీ మన్మోహన్ సింగ్ గారికి కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతదేశం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు అకాల మరణానికి చింతిస్తూ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటని ఆర్థిక వేత్తగా ఆర్బీఐ గవర్నర్ గా దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక సేవలందించారు దేశ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భం లో తన ఆలోచన విధానంతో అనేక సంస్కరణలు చేపట్టి ఆర్థిక సంక్షోభాన్ని కాపాడి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు కాంగ్రెస్ పార్టీలో అనేక సేవలు అందించి రెండుసార్లు భారత ప్రధానిగా దేశ ప్రజలకు చీర స్మరణీయుడు వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కార్యకర్తలను సూచించాడు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, పాతపల్లి ఎల్లయ్య, దాతు శ్రీనివాస్, దీటి బాలరాజు, పెద్దల్లి ప్రకాష్, మారెల్లి రాజిరెడ్డి,నాయిని ఓదెల యాదవ్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, సింహాచలం, దాసరి సాంబమూర్తి, ఆసిఫ్ పాషా, యుగంధర్, గడ్డం శ్రీనివాస్, యాకూబ్, మాలేం మధు,హనుమ సత్యనారాయణ, అల్లి శంకర్, ఇండ్ల ఓదెలు, మోహిద్ సన్నీ, కలవల రంజిత్, కృష్ణ, గుమ్మడి రవి, గఫూర్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సాయితేజ క్రియేషన్స్ సమర్పణలో సీనియర్ దర్శకుడు దామెరా శంకర్ స్వీయ రచన దర్శకత్వంలో " అప్పు ఇచ్చుడు నేరమా" అనే లఘు చిత్రాన్ని శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వీర్లపల్లి గ్రామ శివారులోని ఈశ్వరకృప వృద్ధ ఆశ్రమంలో చిత్రీకరించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిటి స్వామి, సీతారాం రెడ్డితో పాటు రేయన్ బో స్కూల్ కరస్పాండెంట్ అమరెందర్ రావు, నాయకులు వంగ శ్రీనివాస్ పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. ఈ లఘు చిత్రంలో నటులు రవీందర్, విజయ్,తిరుపతి రెడ్డి, దయానంద్ గాంధీ, మూల శంకర్, సమ్మన్న, నజీర్, డాక్టర్ శంకర్ లింగం నటించగా అసిస్టెంట్ డైరెక్టర్ గా కుమార్ పటేల్, కెమెరా మేన్ శ్రీకాంత్, ప్రొడక్షన్ మేనేజర్ దామెరా రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులర్పించిన..వైరా మండల కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తు చేస్తున్నారు డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎన్నో ఒడుదోడుకలు అనుభవిస్తూ దేశ ప్రధాని కాక ఎదిగి దేశ ప్రధానిగా ఎన్నో సేవలందించారు ఆర్బీఐ గవర్నర్గా, రాజ్యసభ సభ్యునిగా, దేశ ఆర్థిక మంత్రిగా పి.వి నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉందంటే దీని వెనక మన్మోహన్ సింగ్ కృషి కష్టం ఎంతగానో ఉందని దేశ ప్రజలు గర్వంగా చెప్పుకోదగ్గ స్థాయికి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రయాణం కొనసాగిందని వారు ఈ రోజు లేకపోవడం దేశానికి తీరని లోటని వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.డి.కే.రత్నం, జిల్లా నాయకులు పొదిలి హరినాథ్, కోసూరి శ్రీను, పొట్టపల్లి శ్రీను, పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్, పణితి శ్రీను, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్ మిట్టపల్లి శ్రీను, కన్నెగంటి హుస్సేన్, కర్నాటి హనుమంతరావు, కొల్లు రమేష్, పెద్దపోలు లక్ష్మయ్య, తాళ్ళ వసంతరావు, పోలా శ్రీను, యం అన్వర్, రాయల పుల్లయ్య, ఏదునూరి శ్రీనివాసరావు, తెళ్ళురి వీరయ్య ,బొర్రా గోవిందరావు, దోసపాటి రవి, ఏదునూరి శ్రీను(బుజ్జి), మరికంటి శివ, తోటకూర గోపి, మంద జీవన్ తెలగారపు శ్రీను, ముత్యాల కోటేశ్వరరావు, బాసటి ఆనందరావు, తేజవత్ స్వామి, పమ్మి వెంకయ్య, కాకాటి ఏసు, కొమరినేని కిరణ్, బండారు తిరుపతిరావు, తిరపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్న ప్రతి ఎకరాకు భరోసా అందించాలి..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

వైరా :- సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా అందించాలి. అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి వైరా మండలం గొలెన్ పాడ్ గ్రామం రైతు మహాసభ లో రాంబాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం అందించిన రైతు బంధు సాగు లో లేని భూములకు ఇచ్చి ఉంటే అట్టి భూములకు రైతు భరోసా నిలుపుదల చేయవచ్చు కానీ సాగు లో ఉన్న భూములకు కోత విధించడం వల్ల రైతులకు, వ్యవసాయం కు నష్టం అన్నారు, ప్రభుత్వం రోజు కో రకం గా లీకులు ఇవ్వడం ద్వారా రైతులను గందరగోళం కు గురి చేస్తున్నారని అన్నారు,31 రోజులుగా నిరాహారదీక్ష లో ఉన్న పంజాబ్ రైతు నాయకుడు జగ్జత్ సింగ్ దాలైవాల ప్రాణాలు కాపాడాలి అని అందుకు కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చ తో చర్చలు జరిపి రైతులు డిమాండ్ నెరవేర్చాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి నల్లమోతు వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు, వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్ రాజేంద్ర ప్రసాద్, రాజబాబు, కంచర్ల శ్రీనివాసరావు, కోణితన ధర్మారావు, చంద్ర ప్రసాద్ వెంకట్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దార్శనికత.. భావితరాలకు స్ఫూర్తిదాయకం

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆర్థిక సంస్కరణల సారధికి ఘన నివాళి..

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: విజ్ఞానం, వినయం కలిగిన అత్యంత విశిష్ట నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడు అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రిగా, ఆపై పదేళ్లపాటు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి.. దేశాన్ని ద్రవ్యోల్బణ గండం నుంచి గట్టెక్కిం చారని, దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. కీలక చట్టాలకు ఆధ్యులు.. 2004లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేశారని, సంక్షేమానికీ పెద్దపీట వేశారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. కోట్లాదిమంది పేద ప్రజలకు పని చూపించి.. వారి ఆకలి బాధలు తీర్చారని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం.. 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం, భూసేకరణ చట్టాలతో ప్రజలకు మేలు జరిగేలా చూశారని అన్నారు. మన్మోహన్ సింగ్ ముందు చూపు ఉన్న నేత అని, మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఎంపీ ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్



రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొప్పుల చంద్రశేఖర్, సంతోష్ కుమార్, మంకెన వాసు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, దీపక్ చౌదరి, దుంపల రవి తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు

## –కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డా: వీరారెడ్డి




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 27అక్షరం న్యూస్:** దేశంలోని అతి పెద్ద బొగ్గు గనుల సంస్థ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ బి.వీరారెడ్డి శుక్రవారం అడ్రియాల గనిలో పర్యటించారు. తెలంగాణ ప్రాంతం సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ బి.వీరారెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి,కోలిండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్ గా పనిచేసి 31 ఆగస్టు 2024న పదవీ విరమణ పొందారు. బొగ్గు గనులలో అపార అనుభవం కలిగిన వీరారెడ్డి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గత నెలలో టెక్నికల్ అడ్వైజర్ గా నియమించారు. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీరారెడ్డి ఈ ప్రాంతానికి పర్యటనకు రావడం జరిగింది. అడ్రియాల గనిలో జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె యాదయ్య, ఎస్ ఓ టు జీఎం గుంజపడుగు రఘుపతి, మేనేజర్ కొడం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీ. రఘురాం,సీనియర్ పీఓ లట్టి రవిచంద్రులు, ఇతర అధికారులు ఈయనకు ఘన స్వాగతం పలికారు. –గనికి బంగారు భవిష్యత్ వీరారెడ్డి.. దేశంలోనే అతిపెద్ద గనిగా పేరుందిన అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ బి. వీరారెడ్డి అన్నారు. దేశంలో ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్న దృష్ట్యా, భూగర్భగనులపై దృష్టి సారించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. 600 మీటర్ల లోతు నుండి 800 మీటర్ల లోతులో ఉన్న బొగ్గు తీయాలంటే ఇక అడ్రియాల లాంటి ఎన్నో లాంగ్ వాల్ గనులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గనిలో నాలుగు సీమ్ లు, 12 ప్యానల్స్ ఉన్నాయని, సుమారు 555 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతము అత్యధిక లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు తొలగిస్తున్నారు అన్నారు ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా అధికారులు,సూపర్వైజర్లు, కార్మికులు కలిసి ఈ గనిలో బొగ్గు ఉత్పత్తి సాధించడం వారి పట్టుదలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రోడ్డు హెడర్స్ కంటిన్యూస్ మైనర్స్ వంటి యంత్రాలు ఈ గనిలో ప్రవేశపెడుతున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు కష్టాలు తగ్గాలని ఉద్దేశంతో మ్యాన్ వైన్డింగ్ ఏయిర్ షాఫ్ట్ ను నిర్మించబోతున్నారన్నారు. అడ్రియాల గానే అభివృద్ధికి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి విచ్చేసిన బి. వీరారెడ్డిని రామగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పీవీరావు,కాపర్తి వెంకటేష్,జ్యోతుల ప్రవీణ్,చిలుక సురేష్,సూత్రం శ్రీధర్ లు సెంటినరీ కాలనీ సింగరేణి గెస్ట్ హౌస్ లో ఘనంగా శాలువాతో సన్మానించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



– జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ధర్నా


**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 27 అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా రామగిరి మండల మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం లో మండల అధ్యక్షురాలు గొల్లపల్లి రజిత అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి పూసల రమేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టిచాకి చేస్తున్నారని ఆరోపించారు. అరకోరా మెస్ బిల్లులు అందిస్తూ రెండు మూడు కూరలు వండాలని మార్కెట్లో ఏడు ఎనిమిది రూపాయలు ఉన్న కోడిగుడ్డును ఐదు రూపాయలకే అందిస్తూ అయినా మధ్యాహ్నం భోజనం లో అందించాలని కార్మికులను వేధిస్తున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తూ కోడిగుడ్లను నిత్యవసర వస్తువులను మొత్తం అంగన్వాడికి ఎలాగైతే సరఫరా చేస్తారో అలాగే సరఫరా చేయాలని లేని యెడల సంక్రాంతి తర్వాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు. రామగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్, మండల అధ్యక్షురాలు రజిత, ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మా రామగిరి మండలం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, ముత్తెర వేణి సంజన, సునీత పాల్గొన్నారు.

## కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ ని సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 27 అక్షరం న్యూస్:**
కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వీరరెడ్డిని శుక్రవారం ఆర్జీ 3 డివిజన్ ఏ ఎల్ పి మై సందర్శించడానికి వచ్చిన సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్– ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, పిట్ కార్యదర్శి మందల కొమరయ్య, కోలా అనిల్, శంకర్ దయాల్ శర్మ, సంపత్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. పలు పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటూ స్మరించు జరిగింది.తెలంగాణ ప్రాంతం సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ బి వీరారెడ్డి సింగరేణి లో సుదీర్ఘకాలం పనిచేసే కోల్ ఇండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్గా పదవి విరమణ పొందారు.. ప్రస్తుతం కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## రామగిరి పాత్రికేయుల సభ్యత్వ నమోదు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 27 అక్షరం న్యూస్:**
ఐ.జే.యూ అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల (టియుడబ్ల్యూజె యు) సమావేశం సెంటినరీ కాలనీలో శుక్రవారం జరిగింది.రామగిరి మండలం పాత్రికేయుల సమావేశంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఇకనుండి జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బుర్ర తిరుపతి గౌడ్, పీవీ రావు, పొన్నం శ్రీనివాస్ గౌడ్, పెరవేన రవీందర్ యాదవ్, నల్లూరీ లింగయ్య, జ్యోతుల ప్రవీణ్, ఊట్ల తిరుపతి రెడ్డి, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, నంసాని సందీప్ యాదవ్, చింతం కిరణ్ కుమార్, సూత్రం శ్రీధర్, చిలుక సురేష్, పోలు మధుకర్, బర్ల వెంకటేష్, కాపార్తి అభిలాష్, ఏకు రవీంద్ర, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, మల్యాల రమేష్ పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 27, అక్షరం న్యూస్.**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ట పరచడంలో మన్మోహన్ సింగ్ కృషి ఎనలేనిదని, పదేళ్లపాటు ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్. ఏ.జీ.పీ దూడం ఆంజనేయులు. న్యాయవాదులు పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి. బోయిని భూమయ్య, ఆవుల శివ కృష్ణ, సంతోష్ , రవికిరణ్, పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సాధించాలని సమ్మె



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 27 అక్షరం న్యూస్:**
గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు ఆరు నెలల కాలం నుండి జీతాలు సరిగా అందక మరియు ఇతర డిమాండ్లపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల టూ కెన్ సమ్మె అనగా తేదీ 27 28 తేదీలలో సమ్మె చేయుటకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కన్నూరి రామచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సమ్మె లో పాల్గొనడం జరిగింది అలాగే మన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించినందున వారికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ తరపున ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రామగిరి మండల శాఖ అధ్యక్షులు కర్నూల్ రామచందర్,దొడ్డిపాటి కనకయ్య చిందం శంకర్, డైరీ శంకర్ సమ్మయ్య, రామగిరి అశోక్, సాగర్ ముత్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు వాకర్స్ నివాళి



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 27.**
మాజీ ప్రధాని ఆర్థిక శాస్త్రవేత్త మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అసోసియేషన్ సభ్యుడు ఐల రమేష్ మాట్లాడుతూ దేశం అదోపతి లో ఉన్న సమయంలో ఆర్థిక శాఖ మాత్యులుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన మేదా సంపత్తితో దేశ ఆర్థిక పురోభివృద్ధికి పాటుపడి దేశాన్ని అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు.ఆయన మరణం దేశానికి తీరని లోటని సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ తరపున రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, పెగడ పరశురామ్, అమిరి శెట్టి రాజలింగం, కొమురవెల్లి భాస్కర్, కొమరవెల్లి శ్రీనివాస్, పల్ల శ్రీనివాస్, వల్లాల రాజు, కొలిపాక రవీందర్, చొప్పరి సుమన్, కామని శ్రీకాంత్, ఉల్లెంగుల శ్రీనివాస్ ముస్తఫా, సిద్ధ తిరుపతి, కందునూరి కుమార్, మల్లేశం, ఎల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్రేపల్లిను మండలంగా మార్చాలి



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 27, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండలం లోని గర్రెపల్లి గ్రామాన్ని మండలంగా చేయాలని కోరుతూ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు కు శుక్రవారం రోజు ఎమ్మెల్యే నివాసం లో కల్లెపెల్లి జానీ మాదాసు వెంకన్న పటేల్ టి రాజ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ గర్రే పల్లి ను మండలంగా చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 27, అక్షరం న్యూస్.**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శాసనసభ్యులు విజయ రమణారావు ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలోమన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారత దేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. పి.వి. నరసింహారావు క్యాబినెట్ లో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాల్లో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్ , చిలుక సతీష్, నరసింహ రెడ్డి, సంతోష్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మధు, విష్ణు, షేక్ బాబర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత ఆర్థికవ్యవస్థకు రూపశిల్పి

### మున్సిపల్ కార్యాలయంలో నివాళులు అర్పించిన కమీషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 27 అక్షరం న్యూస్**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ తీవ్ర సంతాపం తెలియజేశారు మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని ఆయన అభివర్ణించారు మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు అని అన్నారు పెద్దపెల్లి పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ మున్సిపల్ సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటిస్తూ వారి మృతికి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం వారు చేసిన సేవలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మేనేజర్ కట్ట శివప్రసాద్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సతీష్ టిపిఓ శ్రీహరి టిపిఎస్ వినయ్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వీరారెడ్డి దంపతులకు సింగరేణి అధికారుల సన్మానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి సంస్థ నందు వివిధ హోదాలలో భాధ్యతలు నిర్వహించి కోల్ ఇండియా లిమిటెడ్ లో అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న బి వీరారెడ్డి రామగుండం లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బి. వీరా రెడ్డి దంపతులకు స్థానిక ఇల్లందు క్లబ్ రామగుండం రీజియన్ జనరల్ మేనేజర్లు, భూపాలపల్లి, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్లు వారి సతీమణులు స్థానిక ఇల్లంద్ క్లబ్ నందుఆర్జీ.1 జియం లలిత కుమార్ అధ్యక్షతన వారికి పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు.ఈ సందర్భముగా జియం లలిత్ కుమార్ మరియు ఇతర జియంలు మాట్లాడుతూ వారు తెలంగాణ ప్రాంతములో పుట్టి పెరిగి సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పని చేసి గుర్తుంచుకోని ఇచ్చటికీ వచ్చి వాబు అందరికి మార్గదర్శనం చేయడం గర్వకారణం అని కొనియాడారు. వారు ఇప్పటికిని అందరితో క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ. రీజియన్ జియం సెప్టి గుప్త, జియం క్వాలిటి బైద్య, ఆర్జీ. రీజియన్ జనరల్ మేనేజర్లు 1 ,2 ,3 ఎ. ఎల్. పి జియంలు సుధాకర్, ,సుర్యానారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవేందర్, సుశాంత్, రాజ్ కుమార్, రాజేందర్ రెడ్డి, యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, ఏజంట్ చిలుక శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్...



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 27 (అక్షరంన్యూస్)**

ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్

### మేడిపల్లి సెంటర్ ఎఫ్సీఐ కార్నర్లలో నిరంతరం సిగ్నల్ లైట్స్ పనిచేసేలాగా

## చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిఐ కి సిపిఎం వినతి పత్రం సమర్పణ




**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సిపిఎం పార్టీ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ తరపున ఏరియా కార్యదర్శి ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి నూతనంగా బదిలీపై వచ్చిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ సమస్యలపై వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అతి రద్దీగా ఉండే ఎఫ్ సి ఐ కార్నర్ మరియు మేడిపల్లి సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగి అనేకమంది క్షతగాత్రులు కావడమో, మరణించడమో జరిగిందని, ఆదివారం సంత సందర్భంలో ప్రజలు రోడ్లపై రద్దీ అధికంగా ఉండడంతో పాటు సిగ్నల్స్ పనిచేయకపోవడం మూలంగా వేగంగా వస్తున్న వాహనాల మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం పూట స్కూల్లకు వెళ్లే ద్విచక్ర వాహనాలు, ఆఫీసులకు,ఎన్టిపిసి డ్యూటీలలోకి పోయే ఉద్యోగుల, కార్మికుల కార్లు ద్విచక్ర వాహనాలతో రద్దీ ఎక్కువ కావడం జరుగుతుంది. ఉదయం పూట ఎక్కువ ప్రమాదాలు జరిగిన పరిస్థితి ఈ సెంటర్లలో ఉన్నది. కావున సిగ్నల్ లైట్స్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆటో సిస్టంలో వెలిగి ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, వాహనాల వేగాన్ని అదుపు చేయడానికి ఎన్ టి పి సి గేట్ నెంబర్ 2 జంక్షన్ మరియు తెలంగాణ ప్రాజెక్టు జంక్షన్ లలో రాజీవ్ రహదారిపై బారికెట్లను ఏర్పాటు చేయాలని వారిని కోరడం జరిగింది. ఈ సమస్యలపై స్పందించిన సిఐ గారు సత్వరమే తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.

## ప్రజల బాధలు విని వాటికి పరిస్కారం చూపిన - ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: గోదావరిఖని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలనే ఉద్దేశ్యం తో ఏర్పడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దానికి అనుగుణంగా రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకొని రాగ వెంటనే వారి సమస్యలను, వారు ఎదుర్కొంటున్నా అనేక ఇబ్బందులను సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరించిప్రజా పాలన నిరూపించారుఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఇంకా మీకు గాని మీ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్యాంపు కార్యాలయం కు నేరుగా వచ్చి మీ సమస్యలు ఈ విధంగా పరిష్కరించుకోవాలని సూచించారు.మీ వ్యక్తిగత సమస్యలే కాకుండా మీ ప్రాంత అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది, మీ ప్రాంత అభివృద్ధి కోసం మీరు పని చేయాలని వారికి సూచించారు.

## చిలకలయ్య గుడిలో అండాలమ్మకు సారే సమర్పణ




**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి భీమునిపట్నం చిలకలయ్య గుడిలోని శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాసం సందర్భంగా శ్రీ అండాలమ్మ కు సారే సమర్పణ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు హరి ప్రసాద్ ఆచార్యులు, ఆచార్య అనురుద్య ఆచార్యులు మంత్రులొస్తవాల మధ్య మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెప్యాలా రామారావు, కేశవరావు, సత్యనారాయణ రావు, రావికంటి ఈశ్వర్, శరత్ బాబు, మాధవరావు, కె ఎస్ ఎన్ రావు, కిషన్ రావు,అనుపమ, మంగ రాజ్యం శారద లక్ష్మి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



## మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..




పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

## బాలింతల ఎముకలకి అంత బలం... ఎలా?

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగి ంచబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.



# ఎంజిఐటి ఆధ్వర్యంలో రెండు రోజుల సెమినార్ ప్రారంభం





రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 27/ అక్షరం న్యూస్:

సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో కృత్రిమ మేధస్సు మరింత పుంజుకోనుందని మహాత్మగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖైరతాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ రాష్ట్ర కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన ఏరోస్పేస్ రక్షణ రంగాల్లో సాంకేతిక పురోగతిలో కృత్రిమ మేధస్సు పాత్ర అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే సెమినార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం నుంచి భద్రత చర్యలను బలోపేతం చేయడం వరకు ఏఐ విశేష అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ రంగా విశిష్ట శాస్త్రవేత్త ఎమ్మెస్ ఎస్ ఆర్ సి ఐ హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ రాజబాబు, రక్షణ రంగా పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం రామ్ మనోహర్ బాబు, డాక్టర్ వై శ్రీనివాసరావు, కన్వీనర్ డాక్టర్ ఎస్ పి సింగ్, డాక్టర్ జి వెంకటసుబ్బయ్య, డాక్టర్ కే సీతారాం బాబు, నిర్మలాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

**జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



రంగారెడ్డి/ రాజేంద్ర నగర్/ గండిపేట్/ డిసెంబర్ 27/ అక్షరం న్యూస్:

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా నార్సింగి మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ నేటి యువతకు ఆదర్శనీయుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, ఏ.ఎం.సి. చైర్మన్ కోట వేణు గౌడ్, కౌన్సిలర్ ఉషారాణి, నాయకులు కె. వినోద్, కె రాము, పాపిరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో 18 వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్**




రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 27/ అక్షరం న్యూస్:

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వార్డు కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలోని ధాత్రి కాలనీలో సెకండ్ లేయర్ సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో 18 వ వార్డును ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు పని చేస్తున్నామని అన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎవరికీ ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకువస్తే వాటిని కార్పొరేటర్ కు వివరించి పరిష్కరిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బ్లాక్ లాక్ పోస్టుల కేటాయింపుపై ఎంహెచ్పిఎస్ రాష్ట్ర ప్రతినిధి ఓదెల శంకర్ వినతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /27 డిసెంబర్/ అక్షరం న్యూస్ : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ను ఎంహెచ్పిఎస్ మల్కాజ్‌గిరి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ ఓదెల శంకర్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ బ్లాక్ లాక్ పోస్టుల కేటాయింపుపై చర్చించారు. ఓదెల శంకర్ మాట్లాడుతూ, ఎస్సీ కులాల ప్రతినిధుల నియామకానికి న్యాయం చేయడం ద్వారా సమానత్వానికి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉద్యోగ నియామకాలలో తగిన ప్రాధాన్యత ఇచ్చి సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా బలరాం ఐ ఆర్ ఎస్, ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ (92)మరణం పట్ల ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 డిసెంబర్/ అక్షరం న్యూస్: మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు, సెక్రటరీ జనరల్ ఆదేశానుసారం మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో నివాళులర్పించాలని ఆదేశం ఇవ్వడం తో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో, రుద్రంపూర్ ప్రగతివనం ఆవరణలో ఐఎన్టి యుసి నాయకులతో కలిసి కీ.శే.లు, డాక్టర్ మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చులేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో ఐఎన్టియుసి నాయకులు అందరూ వేదికగా ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, గోపు కుమారస్వామి, డి. శంకర్ బాబు, సిహెచ్.సాగర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘవిర ఐమంత్స్, పోశం శ్రీనివాస్, ఎం,కొమురయ్య , నాయకులు శ్రీమన్నారాయ ణ, బి. గోపాల్, లెనిన్ బాబు, గజ్జి శ్రీనివాస్, మంగ రమేష్, క్రాంతి కుమార్, డి శ్రీనివాస్, కే కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, టి రమేష్, సీతారాం, సిహెచ్ నరేష్, దాసరి రవీందర్, మహమూద్, రెడ్డి బ్రదర్స్, రెహమాన్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని నివాళు లర్పించడం జరిగింది.

# పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

- పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి.
- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.
- రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతాం .
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు హెచ్చరిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /27 డిసెంబర్/ అక్షరం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె జరుగుతున్న నేపథ్యంలో లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ వర్కర్ల నిరసన దీక్షను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు ప్రారంభించి మాట్లాడటం జరిగింది.

రాష్ట్రవ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్ ,హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లుగా, ఆఫీసు నిర్వహణ తదితర కేటగిరిలో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మధు డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని జీవో నెంబర్ 51 ని సవరించి సమస్యలు పరిష్కరిస్తామని ప్రగల్బాలు పలికిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దిగే వరకు పోరాటం చేసిన చరిత్ర కాంట్రాక్టు కార్మికులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీలో చర్చించాలన్నారు. వారు చేస్తున్న పని ఆధారంగా పర్మనెంట్ చేసి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి బకాయిలు పడ్డ వేతనాలని చెల్లించాలని అన్నారు . జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా జీతాలు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకే కార్మికుడికి అన్ని రకాల పనులు చేపిస్తుండడం వల్ల పని భారం అవుతుందని , తెలియని పనిని ఇవ్వడం వల్ల ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించి గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాలని వారు కోరారు . అనారోగ్యానికి గురైన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు నేడు రేపు జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనియన్లు జాయింట్ యాక్షన్ గా ఏర్పడి పోరాటం కొనసాగిస్తున్నాయని కార్మికుల పక్షాన యూనియన్లు అన్నీ కలిసి పోరాటానికి సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, కమిటీ సభ్యులు భూక్య రమేష్, జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, గ్రామపంచాయతీ కార్మికులు రాంబాబు, ఏసోబు, ప్రదీప్, సుబ్బారావు, ఆదిలక్ష్మి, లాల్ సింగ్ ,నరేష్, మోహన్, బొల్లెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రెహమాన్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 డిసెంబర్/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని చుంచుపల్లి సర్కిల్ ఆఫీస్ ను శుక్రవారం నాడు కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రెహమాన్ తనిఖీ చేసారు. సర్కిల్ ఆఫీస్ ఆవరణలో మొదటగా మొక్కని నాటారు.సర్కిల్ ఆఫీస్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ గ్రేవ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సర్కిల్ ఆఫీస్ పరిధిలోని అన్నీ గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ,ఈ సాక్ష్య అప్లికేషన్ ఉపయోగించే విధానం, సీసీటీఎన్ఎస్, కోర్టు డ్యూటీ,పెండింగ్ సమన్లు,వారెంట్లు మొదలుగు వాటిని తనిఖీ చేశారు. సిబ్బంది అందరికీ నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని పనిచేయాలని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరు గంజాయి మరియు సైబర్ నేరాలు దర్యాప్తు తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను డిఎస్పి పరిశీలించారు.చుంచుపల్లి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డిఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయముతో మరింత శ్రమించడంతోపాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అధిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులలోను వదలొద్దని సర్కిల్ ఆఫీస్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఏం జరుగుతుందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతోపాటు ముందస్తు సమాచార సేకరణ అవసరమని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని డిఎస్పి గారు తెలిపారు.త్వరలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు ఉన్నందువలన ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలో ఉన్న రౌడీలు మరియు సస్పెక్ట్స్ లను, గుర్తించి ముందస్తు సమాచారం సేకరించి రాబోవు ఎలక్షన్లకు తయారీగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్.వెంకటేశ్వర్లు మరియు సర్కిల్ ఎస్సైలు రమణారెడ్డి, రవికుమార్, రమాదేవి ట్రైనీ ఎస్సై అఖిల మరియు సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ను పర్యాటకరంగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





- ములుగు అటవీ ప్రాంతం బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు గ్రామస్థులను పంపించిన కలెక్టర్..
- అంతకు ముందు హైదరాబాద్ లోని వీ లీవ్ ఇన్ బాంబు నైన్ మరియు ఐకీయ సందర్శన..
- కేరళ రాష్ట్రం వయానాడ్ జిల్లాలోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం సందర్శన..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 డిసెంబర్ /అక్షరం న్యూస్ : జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని ప్రత్యేకమైన పర్యటక ప్రాంతాలు మరియు ఇక్కడ గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేసి పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలో భద్రాచలం ఐటిడిఏ పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్న గిరిజన మ్యూజియం, గోదావరి ఘాట్ వద్ద రివర్ సైడ్ క్యాంపెనింగ్, బుజ్జి గుప్ప గిరిజన గృహాల సందర్శన , బెండలంపాడు, తుమ్మలచెరువు మరియు పూబెల్లి లో పర్యాటక రంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్న నేపథ్యంలో అధికారులకు మరియు ఆయా గ్రామ సభ్యులకు పర్యాటకరంగా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు మరియు అవలంబించాల్సిన పద్ధతులు పై మరింత అవగాహన పెంపొందించేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో తయారయ్యే ప్రత్యేక వస్తువులు, తయ్యారి పద్ధతులు మరియు వంటకాలు తయారీలో అవలంబించే పద్ధతులు తెలుసుకొని తద్వారా జిల్లాలో ఆ పద్ధతులు ఉపయోగించి జిల్లా ప్రత్యేకమైన వంటకాలను మరింత నాణ్యత మరియు రుచిగా పర్యాటకులకు అందించేదుకు వీలుగా జిల్లా నుండి కొంతమంది సభ్యులను వివిధ ప్రాంతాలకు పంపడం జరిగింది. దీనిలో భాగంగా గురువారం బొజ్జిగుప్ప, బెండలంపాడు, భద్రాచలం మరియు పూబెల్లి గ్రామ సభ్యులు మరియు సిబ్బంది తో కూడిన 25 సభ్యుల బృందాన్ని లిములుగు జిల్లాలోని పసర అటవీ ప్రాంతంలో ఉన్నలి లిబ్లాక్ బెర్రీ ఐలాండ్లి సందర్శనకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా అక్కడ ఉన్నటువంటి గుడారాలు, సహజ సిద్ధంగా కర్రలతో ఏర్పాటు చేసిన పందిళ్లు, మంచెలు మరియు క్రీడా మైదానాలను బృంద సభ్యులు పరిశీలించారు. సభ్యులు తమ గ్రామాల్లో కూడా ఇటువంటి ఏర్పాటు చేసుకొని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచటానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

### హైదరాబాద్ పర్యటన

దీనిలో భాగంగా బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి ముగ్గురు, నాయకపోడు కోయఫుడ్ క్రాఫ్ట్ నుండి ఇద్దరు, బె%శీ%డాలంపాడు బాంబు క్లస్టర్ నుండి ఒకరి తో కలిసిన బృందాన్ని అక్టోబర్ నెలలో హైదరాబాద్ తీసుకువెళ్లి అక్కడ చౌటుప్పల్ లో లివి లివ్ ఇన్ బాంబు నైన్లి ను సందర్శించి అక్కడ వెదురుతో చేసిన వివిధ రకాల వస్తువులు,కళాకృతులు, వెదురు ఇల్లు మరియు ఫర్నిచర్ ను పరిశీలించి, వాటిని తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాన్ని మరియు ఉపయోగించే పద్ధతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ లోని లిరాయలసీమ రుచులులి హొటల్లో లితాళిలి ఆహారం ఎలా ఉంటుందో తెలియజేయడం కొరకు బృందం సభ్యులు తీసుకుని వెళ్లి తాళి ఎన్ని రకాల ఆహార పదార్థాలు ఉంటాయి, వాటిని ఇటువంటి పాత్రల్లో ఇవ్వడం జరుగుతుంది, దాని యొక్క రేటు, తయారీకి ఉపయోగించే పదార్థాలు మరియు హొటల్కు వచ్చిన వారికి ఇచ్చే ఆతిథ్యం తదితర అంశాలను సభ్యులకు తెలియజేశారు.తదుపరి సభ్యులను లిఐ కీయలి తీసుకువెళ్లి అక్కడ గిరిజనులు చేయగలిగే ఫర్నిచర్, లైటింగ్ లాంప్స్ మరియు చేతి కళావృత్తుల ను పరిశీలించారు. ఈ పర్యటన ద్వారా కొత్తగా ఫర్నిచర్ చెయ్యవచో వాటికి ఎటువంటి ఫినిషింగ్ ఇవ్వవోచు మరియు వాటికీ రేటు ఎలా నిర్ణయించాలి, వస్తువులకు మార్కెటింగ్ ఎలా కల్పించాలి అన్న విషయాల గురించి సభ్యులు తెలుసుకున్నారు.

కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లా లోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రంలి పరిశీలనకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భద్రాచలం ఐటిడిఏ టిడిఎం మరియు పెండాలంపాడు బ్యాంబు క్లస్టర్ నుండి 11 మందితో కూడిన సభ్యుల బృందంను తీసుకెళ్లడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా బృంద సభ్యులకు అధునాతన వెదురు తో తయారయ్యే కళాకృతుల తయారీ విధానం, వివిధ రకాల వెదురు, వాటిని కట్ చేసే విధానం, కళాకృతుల తయారీ విధానం, ట్రీట్మెంట్, వివిధ రకాల వెదురు ఉత్పత్తులు, ప్రొడక్షన్ ఫినిషింగ్ మరియు మార్కెటింగ్ విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.

# సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితాన్ని సార్థకం చేసుకోవచ్చు...

- జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్, రామవరం శాఖా అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 డిసెంబర్/ అక్షరం న్యూస్ : జీవితం లో అన్నింటి కన్నా విలువైనది కాలం.కాలాన్ని అర్థం చేసుకుంటే జీవితాన్ని సార్థకం అవుతుంది పవిత్ర శుక్రవారం సందర్భంగా కొత్తగూడెం మునిసిపాలిటీ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని 'మస్జిద్ ఎ ఆలి' లో జరిగిన ప్రత్యేక నమాజ్ సందర్భంగ బసిత్ మాట్లాడుతూ, సమయం చాలా విలువైనది, వీలైనంత వరకు దానిని మంచి పనులకి వినియోగించాలి ఒకసారి గడిచి పోయిన కాలం తిరిగి రాదని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు సమయాన్ని వ్యర్థమైన పనుల్లో ముఖ్యంగా ఫోన్ లో చిట్ చాట్ లల్లో వ్యర్థం చేసుకో రాదని కోరారు. గడచిన కాలంలో చేయలేక పోయిన పనులను రాబోయే సంవత్సరం లో చేయడానికి, నూతన సంవత్సరాన్ని ఏదైనా మంచిపనితో ప్రారంభించాలని కోరారు.ఖురాన్ సృష్టి కర్త " కాలం సాక్షిగా! మానవుడు నిస్సందేహంగా నష్టం లో పడివున్నాడు. మంచి పనులు చేసి, మంచి వైపు సమాజాన్ని పిలిచే వారు తప్ప" అంటున్నాడు.రాబోయే కాలంలో కులమతాలకు అతీతంగా భారతీయులందరూ సుఖ సంతోషాలతో, ఆయువు ఆరోగ్యాలతో జీవించేలా అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు బాబా భాయ్, జావిద్, సులైమాన్, మస్తాన్ , అబ్దుల్ మాజిద్ రబ్బానీ, మోయినుద్దీన్. తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతిపట్ల కూనంనేని సంతాపం .



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 27 డిసెంబర్ అక్షరం న్యూస్ : ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు స్వీకరించాలి.

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 డిసెంబర్/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు అందేలా లేవని ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు అందని ద్రాక్షల ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని ప్రకటించి సంవత్సరం గడిచాక ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల సర్వే అంటూ హడావుడి చేస్తున్నారు తప్ప నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదని విమర్శించారు.గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు కాలంలో చాలా మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం టిక్ మార్క్ చేసుకోకపోవడంతో ఇప్పుడు సర్వే సిబ్బంది ఇంటింటి సర్వేకు వచ్చినప్పుడు వారి పేర్లు లేకపోవడంతో లబ్దిదారులు మున్సిపల్,రెవిన్యూ,కలెక్టర్ కార్యాలయల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారుల ఎంపికలో అవినీతి,అక్రమాలకు చోటు లేకుండా ఉండాలంటే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ప్రజల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజాపాలన దరఖాస్తులో ఇందిరమ్మ ఇండ్ల కోసం టిక్ మార్క్ చేయని వారి కోసం కనీసం వారం రోజులు గడువు విధించైనా దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేశారు .ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,పోలే కనకరాజు,వినయ్,మురళిలి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్
- భద్రాచలంలో పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 27/ అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పనికి తగ్గ వేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా మొదటిరోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన ఏ జె రమేష్ మాట్లాడుతూ. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనాల సమస్యను పరిష్కరించలేదని, అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయలేదని, కనీస వేతనం 18000 రూపాయలు ఇవ్వలేదని, కార్మికులకు రక్షణ కల్పించే విధంగా చట్టాలను మార్చలేదని ,ఈ విధానాలను నిరసిస్తూ గతంలో జరిగిన సమ్మెలో భాగంగా ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే మీ డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని అందరినీ పర్మినెంట్ చేస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సంవత్సరం గడిచిన గాని ఏమాత్రం ఇది సమస్యలను పరిష్కరించుకొని పరిష్కరించే పరిస్థితి కనపడతారు లేదని అన్నారు. ప్రభుత్వ మోసపూరిత వైఖరి నిరసిస్తూ రెండు రోజులు సమ్మె చేయవలసి వస్తుందని తెలిపారు. భవిష్యత్తులో పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కారం కాకపోతే నిర్వాదిక సమ్మె కు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు గత రాత్రి చనిపోయిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎం బి నర్సారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించినారు భారతదేశానికి 10 సంవత్సరాలు ప్రధానమంత్రిగా చేసి అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాభివృద్ధిలో కీలకంగా ఉపయోగపడినారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు అంబాజీరత్నం గ్రామపంచాయతీ కార్మికులు మనోజ్ రెడ్డి, పెదబాబు, శ్రీను ,భాను, విజయ, సుశీల , పీ రమ్మ, కృష్ణ, అనేక మంది కార్మికులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై న మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 27/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని అ న్నసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యక ర్త గొల్ల గణేష్ నూతన గృహప్రవేశ కార్యక్ర మానికి ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై శుభా కాంక్షలు తెలిపిఆయనకుశాలువాతో సన్మానించారుఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి అన్నసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి మాజి సర్పంచ్ దుర్గయ్య రామ గౌడ్ కాశీ యూత్ ప్రెసిడెం ట్ నజీర్ రాజు వెంకట్ రమణ అశోక్ రెడ్డి అహ్మద్ బాలయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## తాత్కాలిక అధ్యాపక పోస్టులకు దరఖాస్తు ల ఆహ్వానం



కళాశాల ప్రిన్సిపల్: జి నాగేశ్వరరావు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 27/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలోతాత్కాలి క ప్రాతిపదికన ఉపాధ్యాయ అధ్యాపకుల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దర ఖాస్తులనుఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సి పల్ జి నాగేశ్వరరావు తెలిపారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జేఎల్ ఫిజిక్స్ ఇంగ్లీష్ పిజిటి ఫిజికల్ సైన్స్ బోధనలకు ఖా ళీలు ఉన్నాయనితెలిపారుఆసక్తిగల అభ్య ర్థులు పీజీ బీఈడీ సంబంధిత సబ్జెక్టులలో 50 శాతంమార్కులతో ఉత్తీర్ణులై ఉండాల న్నారు ఈనెల 30వ తేదీ ఉదయం10 గం టలకు అభ్యర్థులు నేరుగా కళాశాలకు హా జరు కావాలని ఆయన సూచించారు.

# ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకం ఆవనతం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 27 డిసెంబర్/ అక్షరం న్యూస్: ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సి ఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు .





# ఎం కిరణ్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ రావటం అభినందనీయం

**బి సి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 27/ అక్షరం న్యూస్ : పట్టణానికి చెందిన ఏం బాల నర్సారెడ్డి, సుబ్బలక్ష్మి, దంపతుల ద్వితీయ కుమారుడు ఎన్ కిరణ్ కుమార్ కు నోయిడా ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ పై పీహెచీ చేసినందుకుగాను డాక్టరేట్ వచ్చిన సందర్భంగా బండారు చంద్రరావు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కిరణ్ కుమార్ పార్టీ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కావడం అభినందనీయమని అన్నారు. లైన్స్ క్లబ్ తరపున యోగి సూర్యనారాయణ, పి సీతారామిరెడ్డి, రోటరీ క్లబ్ తరపున ధారా బాలాజీ, డాక్టర్ రమేష్ బాబు, భద్రాచలం సిటీ కేబుల్ ఎండి కోడూరు సత్యనారాయణ, భద్రాచలం ప్రముఖులు ఈ గాదే మాధవరెడ్డి, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు, రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ, లాయర్స్ సంఘం నాయకులు ఎంవి ప్రసాద్ రావు, నేలపట్ల భాస్కర్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ భద్రాచలం వాసి అయిన ఎం కిరణ్ కుమార్ డాక్టరేట్ పొందటం ఎంతో మంచి పరిణామం అని, భద్రాచలం కి దక్కిన అరుదైన సత్కారమని అన్నారు. ఎం కిరణ్ కుమార్, భార్య శ్రీమతి జోష్నాలను ఘనంగా సన్మానించారు. ట్రస్టు సభ్యులు, ఎం.బి.నర్సారెడ్డి, గడ్డం స్వామి, సున్నం గంగా, వై వి రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, యన్ .లీలావతి, జి జీవనజ్యోతి, ఎస్ డి ఫిరోజ్, ఎంవిఎస్ నారాయణ, కొలగాని రమేష్, డి రాఘవయ్య, ఎస్ భూపేందర్, రత్నం, చాట్ల శ్రీనివాస్, మచ్చ రమాదేవి, ఏజ్ గౌతమి, ఏ కనక, రాధా, ఎం నరసింహా రెడ్డి, ఎం చిన్న నరసింహారెడ్డి, ఎం విజయలక్ష్మి, ఎస్ సుబ్బమ్మ, ఇంకా వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణందేశానికితీరని లోటు

**ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/డిసెంబర్ 27/ అక్షరంన్యూస్:మాజీ ప్రధానిమన్మోహన్ సిం గ్ మరణం చాలా బాధాకరమని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు శుక్రవారం నియోజకవర్గంలోని గాంధారిమండల కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో ఆయన మాజీ ప్ర ధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి ఘనంగానివాళులు అ ర్పించారు అనంతరం వారి ఆత్మకు శాంతి కలగాలనిరెండునిమిషాల పాటు మౌనాన్ని పాటించారుఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ దేశాన్ని ఆర్థికంగా కొత్తపుంతలు తొ క్కించిననేతగా కొనియాడారు భారత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణల కు ఆద్యులని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా యూజీసీ చైర్మన్ గా ఆర్థిక మంత్రిగా విశిష్ట సేవలను అందించారు తెలిపారు ఆయన హయాంలో చేపట్టిన సంస్కరణలవల్లమన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందనీ ఆ యన అందించిన సేవలు చిరస్మరణీయమై నవని తెలిపారుసంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటు వంటి సమస్య లేకుండా నడిపినసమర్థ నాయకుడని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నూ ఆయన కీలక పాత్ర పోషించి తెలంగా ణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహా నుభావుడనీ అన్నారువిద్యా హక్కుచట్టం సమాచార హక్కుచట్టంఆహార భద్రతచట్టం ఉపాధి హామీచట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమ ల్లోకి రాగాఅవి నేటికీ ఉపయోగపడుతున్న విషయాన్ని గుర్తు చేశారుఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంపట్ల నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు...




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 27/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతదేశానికి ప్రధానిగా,ఆర్థిక మంత్రిగా రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి అత్యున్నత బాధ్యతలు నిర్వహించిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంపట్ల నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు..ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, భోగాల శ్రీనివాస్ రెడ్డి, చింతాడి చిట్టిబాబు, నర్రా రాము, చుక్కా సుధాకర్, భీమవరపు వెంకటరెడ్డి, చెగోండి శ్రీనివాస్, బండారు నాగేశ్వరరావు, ఒగ్గె రమణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రసమళ్ళ రాము, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, కొప్పుల రాజా, మహిళలు మైధిలి బి, రసూల్ బి, రాజేశ్వరి, రూపా దేవి, తుమ్మల రాణి తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు

- ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లా అభివృద్ధి శూన్యం.
- జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తీసుకు వెళ్ళటం సరైనది కాదు.
- ఐదు పంచాయతీలు కలపడంతో పాటు కరకట్ట పునర్మానం చేపట్టాలి.
- అమరవీరుల త్యాగ స్ఫూర్తితో జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు.
- పాత్రికేయుల సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 2/ అక్షరం న్యూస్ : జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎం జిల్లా మూడో మహాసభ తీర్మానం చేసిందని జిల్లా సమగ్రభ్దికోసం ప్రణాళిక బద్ధంగా ఉద్యమించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి భద్రాచలం పర్యటనకు వచ్చిన మచ్చ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలపై పాత్రికేయులతో మచ్చ మాట్లాడారు.

### ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పేరుతో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ఉపయోగ మాత్రం శూన్యంగా ఉందని సంవత్సరకాల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా జిల్లా పరిస్థితి తయారైందని మచ్చ ఆరోపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలలో హడావుడి తప్ప అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని భద్రాచల అభివృద్ధికి ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని అన్నారు. అసంపూర్తిగా పూర్తయిన డబుల్ బెడ్ రూములు నత్త నడకన సాగుతున్న ఇందిరమ్మ సర్వే అందరికీ అందని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మాటే కనపడటం లేదని అన్నారు.

### జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తరలించడం సరైనది కాదు.

స్థానికంగా ఉన్న నీటి వనరులని సద్వినియోగం చేసుకొని జిల్లాని సస్యశ్యామలం చేయాల్సిన పాలకులు ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి మన నీటిని పక్క జిల్లాలకు తరలించటం సరైనది కాదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులు నష్టపోతే ఆ నీళ్లను వేరే జిల్లాకు తరలించి చప్పట్లు కొట్టుకోవటం జిల్లా ప్రజలను మోసం చేయటమేనని స్పష్టం చేశారు. ఇక్కడ లభించే సహజ వనరులతో మొదటి ప్రాధాన్యత ఈ జిల్లాకి దక్కాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

### రామాలయ అభివృద్ధితోపాటు కరకట్టను పునర్మించాలి

పర్యాటక కేంద్రంగా భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆ అభివృద్ధితో నిర్వాసితులౌ తున్న స్థానికులకు నష్టపరిహారాన్ని అందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూపించాలి. అదేవిధంగా రామాలయ అభివృద్ధితో పాటు కరకట్ట ఎత్తు పొడవు పెంచడంతో పాటు రిటర్నింగ్ వాల్ నిర్మించి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని కాపాడాలనీ. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను తెలంగాణలో తీసుకొస్తామని పార్లమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని ఐదు పంచాయతీలను తిరిగి తీసుకొచ్చేందుకు అన్ని పక్షాలను కలుపుకొని ప్రభుత్వ పెద్దలు ఉద్యమానికి ముందుకు రావాలని అన్నారు.

### అమరవీరుల త్యాగస్ఫూర్తితో జిల్లా కార్యదర్శి బాధ్యతలు

ఉద్యమాలలో ఏ స్థాయికి ఎదిగిన భద్రాచలం బిడ్డగానే గర్విస్తానని,ఈ ప్రాంత అమరవీరుల త్యాగస్ఫూర్తితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాధితులను స్వీకరించాను. అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాఅని. 400 మంది ప్రతినిధులు పాల్గొన్న జిల్లా మూడో మహాసభలో కార్యదర్శి తోపాటు నూతన కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొని బృహత్రా బాధ్యతను మాపై మహాసభ పెట్టిందన్న విషయాన్ని మర్చిపోకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు ఈ పత్రికల సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మరో జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పాల్గొన్నారు.

# గోదావరి కరకట్ట ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 27 /అక్షరం న్యూస్ : గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేయడానికి మరియు జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి గిరిజనుల ఆచార వ్యవహారాలు దేవస్థానముకు వచ్చే భక్తులకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలను సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు సదాతీరే విధంగా మరియు గిరిజన కల్చర్ కు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్ల ప్రదేశాలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10, 11 తేదీలలో జరుగు ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా భక్తులు అధికంగా వస్తుంటారని భక్తులు గోదావరిలో విహారయాత్ర చేసే విధంగా తేప్పలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మత్స్యకారులకు శిక్షణ ఇచ్చి తక్కువ రేట్ లో భక్తులు విహరించేలా చూడాలని ఇరిగేషన్ ఏఈ వెంకటేష్కు ఆదేశించారు. అలాగే క్యాంపెయింగు భక్తులు రాత్రిపూట బస చేయడానికి ఏర్పాటు చేసే హాట్ చూపరులకు అందంగా ఉండేలా తయారు చేయాలని ఐకెపి సిబ్బందికి ఆదేశించారు. క్యాంపెయింగ్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా తొమ్మిదవ తేదీ నుండి టూరిస్టులకు అందుబాటులో ఉండేలా క్యాంపెయింగ్ లో బస చేసి ఐటీడీఏలోని మ్యూజియమును సందర్శించి రాత్రి క్యాంపింగ్ లో బస చేస్తారని, పదో తేదీ నాడు కిన్నెరసాని బొజ్జగుప్ప గ్రామంలోని దర్శనీయ స్థలాలు చూసిన తర్వాత 11వ తేదీ నాడు బెండలపాడులోని వెదురు కర్రలతో తయారుచేసిన సామానులు అక్కడున్న పరిసరాలు చూసి టూరిస్టులు వారి స్వగ్రామాలకు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. క్యాంపెయింగులో బస చేసే టూరిస్టులకు ప్రత్యేకించి శుభ్రతకు సంబంధించిన కిట్ బ్యాగులు సరసమైన ధరలకు అందించాలని, కరకట్ట దగ్గర ఏర్పాటు చేసే స్టాల్స్ లో గిరిజన వంటకాలు, తృణధాన్యాలకు సంబంధించిన ఆహార పదార్థాలు, మరియు కల్చరల్ ప్రోగ్రామ్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, క్యాంపెయింగ్ మొదలుకొని కరకట్టలోని స్టాల్స్ వరకు విద్యుత్ దీపాలు అలంకరణ తప్పనిసరిగా ఏర్పాట్లు చేయాలని జనవరి 5వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కావాలని అన్నారు. క్యాంపెయిన్ కి వచ్చే టూరిస్టులకు మరియు భక్తులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం రమాదేవి, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వరరావు, ఏ సి ఎం ఓ రమణయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపిఎం జగదీష్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ చారిత్రాత్మకమైంది

**తోటమల్ల బాలయోగి -నెహ్రూ కప్ వ్యవస్థాపకులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 27 /అక్షరం న్యూస్ : భద్రాచలంలో ప్రతి ఏటా నిర్వహించే నెహ్రూ కప్ చారిత్రాత్మకమైందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి వ్యాఖ్యానించారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెహ్రూ కప్ మూడు దశాబ్దాలుగా ఏజెన్సీలో సుందర స్వప్నంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక భారత దేశంలోనే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీదుగా 29 సంవత్సరాల పాటు టోర్నమెంట్ నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఇందుకు కారణం భద్రాచలం క్రికెట్ ప్రేమికులే అన్నారు. నెహ్రు కప్ నిర్వహణ ద్వారా ఎంతోమంది యువతి, యువకులు తమ క్రికెట్ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపారు. ప్రస్తుతం భారత మహిళ అండర్ 19 జట్టులో ఆడుతున్న గొంగడి త్రిష కూడా నెహ్రూ కప్ నుంచి స్ఫూర్తి పొందిందని వెల్లడించారు. అదేవిధంగా ఇటీవల హైదరాబాద్ హెచ్.సి.ఏ జట్టుకు ఎంపికైన విద్వాన్ తదితరులకు కూడా నెహ్రూ కప్ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో నెహ్రూ కప్పు ది ఒక పెద్ద రికార్డు అని, ఇన్నాళ్లపాటు ఈ టోర్నమెంట్ జరగటానికి స్థానికుల సహాయ సహకారాలు మరువలేనివి అని అన్నారు నెహ్రూ కప్ ను విజయవంతం చేయండి ఎస్.కె అజీమ్. నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు భద్రాచలం పుణ్యక్షేత్రానికి మరింత శోభను తెచ్చిన నెహ్రు కప్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఎస్కే అజీమ్ కోరారు. నెహ్రూ కప్ స్నేహత్వానికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆడటం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి రావడం జరిగిందని వెల్లడించారు. నెహ్రూ కప్ మ్యాచ్ లను చూసేందుకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు భద్రాచలం తరలిరావాలని కోరారు. ఆదివారం నుంచి క్రికెట్ పోటీలు: దాట్ల శ్రీనివాసరాజు, నెహ్రూ కప్ ప్రధాన కార్యదర్శి డిసెంబర్ 29 నుంచి జనవరి 5 వరకు ఈ ఏడాది నెహ్రూకప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నెహ్రు కప్ ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు తెలిపారు. ఈనెల 27 నుంచి టోర్నమెంట్ జరగాల్సి ఉన్నప్పటికీ వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో 29వ తేదీకి మార్చడం జరిగిందన్నారు. ఎప్పట్లాగానే నెహ్రూ కప్ నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భద్రాచలం ఏజెన్సీకి వన్నె తెచ్చిన టోర్నమెంటు నెహ్రూ కప్ అని వ్యాఖ్యానించారు.

రసవత్తరంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు ఎస్ కే సలీం, నెహ్రూ కప్ కన్వీనర్ . నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా. సమీప ఛత్తీస్గఢ్ నుంచి రాష్ట్రం నుంచి కూడా పేరుందిన క్రికెట్ జట్లు ఈసారి టోర్నమెంట్లో పాల్గొంటున్నాయని నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం తెలిపారు. ఈ ఏడాది 21 టీములకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే మైదానాన్ని సిద్ధం చేశామని తుది ఏర్పాట్లపై నిమగ్నమైనట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం (సిద్ధు) సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తోటమల్ల సురేష్ బాబు, విద్యాసాగర్. పూణెం ప్రదీప్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# చిత్రోదయం

# మన్మోహన్ పాత్రను రిజెక్ట్ చేయాలనుకున్నా : అనుపమ్‌ఖేర్


మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. తాజాగా నటుడు అనుపమ్ ఖేర్ కూడా మన్మోహన్ గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించాడు. ఈ క్రమంలోనే మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో మన్మోహన్ పాత్రలో నటించాడు అనుపమ్ ఖేర్. మన్మోహన్ సింగ్ చాలా తెలివైన వ్యక్తి. ఎంతో నిజాయతీపరుడు, గొప్ప నాయకుడు. ఆయనను కలిసే అవకాశం నాకు రెండు సార్లు వచ్చింది. అయితే ఆయన జీవిత ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో నేను మన్మోహన్ పాత్రలో నటించాను. మొదట ఈ సినిమా కోసం చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు నేను ఒప్పుకోలేదు. నా పర్సనల్ కారణాలతో పాటు రాజకీయ ఒత్తిడులకు తలవంచి ఈ ప్రాజెక్ట్‌ను వదిలేద్దమనుకున్నాను. కానీ ఒక గొప్ప వ్యక్తి జీవిత చరిత్రలో నటించే అవకాశం అందరికి రాదని ఈ సినిమాను అంగీకరించాను. నేను చేసిన గొప్ప సినిమాల్లో ఇదోకటి. ఆ చిత్రం వివాదాస్పదం అయ్యి ఉండవచ్చు.. కానీ ఆయన మాత్రం వివాదాలు లేనివాడు అంటూ అనుపమ్ చెప్పుకోచ్చాడు. అనుపమ్ ఖేర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'. ఈ సినిమాకు విజయ్ గుట్టే దర్శకత్వం వహించగా.. సంజయ్ బారు రచించిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్: ది మేకింగ్ అండ్ అన్ మేకింగ్ ఆఫ్ మన్మోహన్ సింగ్' అనే నవళ ఆధారంగా




ఈ సినిమా వచ్చింది. 2019లో విడుదలైన ఈ చిత్రం తీవ్ర విమర్శలను ఎదుర్కోంది. మన్మోహన్ సింగ్ కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ఇందులో చెప్పినవన్ని అబద్దాలు అంటు చెప్పుకోచ్చాడు.

## రెండు పార్ట్‌లుగా విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి




ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

# క్రీడోదయం

## నల్ల బ్యాండ్‌లతో బరిలోకి టీమ్‌ఇండియా

**మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి**




భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం మెల్?బోర్న్ టెస్టులో రెండో రోజు టీమ్‌ఇండియా ప్లేయర్లంతా నల్ల బ్యాండ్?లతో బరిలోకి దిగారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) అనారోగ్యంతో గురువారం రాత్రి దిల్లీలో కన్నుమూశారు. దీంతో భారత ప్లేయర్లంతా చేతికి నల్లని బ్యాండ్?లు ధరించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈమేరకు బీసీసీఐ పోస్ట్ షేర్ చేసింది. 'గురువారం రాత్రి మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం టీమ్‌ఇండియా ప్లేయర్లు చేతికి నల్లటి బ్యాండ్ ధరించారు' అని రాసుకొచ్చింది. కాగా, మన్మోహన్ సింగ్ 2004- 2014 మధ్య కాలంలో భారత ప్రధానిగా ఉన్నారు. ఆయన కాలంలోనే టీమ్‌ఇండియా మూడు ఐసీసీ టైటిళ్లు సాధించింది. మహేంద్రసింద్ ధోనీ కెప్టెన్సీలో 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే వరల్డ్?కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీల్లో భారత్ విజేతగా నిలిచింది. ఇక మాజీ క్రికెటర్ల కూడా మాజీ ప్రధాని మృతి పట్ల సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. వీరితోపాటు దేశవ్యాప్తంగా ఉన్న అథ్లెట్లందరూ సంతాపం ప్రకటిస్తున్నారు.

## విరాట్ కోహ్లీకి క్షమాపణ చెప్పిన కెర్రీ ఒకీఫ్



విరాట్ కోహ్లీని 'అహంకారి' అని వ్యాఖ్యానించినందుకు ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ కెర్రీ ఒకీఫ్ క్షమాపణలు చెప్పాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో బాక్సింగ్ డే టెస్ట్ మొదటి రోజున ఆస్ట్రేలియా తరఫున మొదటి మ్యాచ్ ఆడుతున్న సామ్ కాన్ స్టాస్ ను కోహ్లీ ఢీకొట్టడంపై అభ్యంతరం తెలిపిన ఒకీఫ్ అనుచితమైన పదాలను ఉపయోగించాడు. ఆస్ట్రేలియా మాజీ లెగ్ స్పిన్నర్, "కోహ్లీ తన కెరీర్ మొత్తాన్ని అహంకారంతో నిర్మించుకున్నాడు" అని విమర్శించాడు. 75 ఏళ్ల అతను తన తప్పును గ్రహించి టెస్ట్ మ్యాచ్ 2వ రోజు క్షమాపణలు చెప్పాడు. "విరాట్ కోహ్లీ ప్రవర్తనను అహంకారం అని పిలిచినందుకు నేను క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. నేను అలా అనకూడదు. అతను తనలాగే మరొక ఆటగాడు అహంకారం చూపడం చూసినప్పుడు అతను ఒకింత చిరాకు పడ్డాడు" అని ఒకీఫ్ పేర్కొన్నాడు. ఒకీఫ్ 1971 నుంచి 1977 మధ్య ఆస్ట్రేలియా తరఫున 24 టెస్టులు, రెండు వన్డేలు ఆడాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో విరాట్ కోహ్లీ ఆసీస్ ఆటగాడు సామ్ కాన్ స్టాస్ ఢీకొట్టిన సంగతి తెలిసిందే. ఐసీసీ ప్రవర్తనా నియమావళి లెవల్ 1ను ఉల్లంఘించినందుకు కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించారు. అతను %×జజ% ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు గుర్తించారు. విరాట్ కోహ్లీ ప్రవర్తనపై ఆసీస్ మాజీ ఆటగాళ్లు మండిపడ్డారు. ఈ వివాదం పై కాన్ స్టాస్ స్పందించాడు. తాము ఇద్దరం కాస్త భావోద్వేగానికి గురయ్యామని చెప్పాడు. విరాట్ వస్తున్నట్లు తాను గమనించలేదని పేర్కొన్నాడు. గ్లవ్స్‌ను సరిచేసుకునే పనిలో ఉండగా ఇది జరిగిందని తెలిపాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో ఇండియా పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 82 పరుగులు చేశాడు. అతను రన్ ఔట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ 36 పరుగులు చేయగా.. కేఎల్ రాహుల్ 24, రోహిత్ శర్మ 3 పరుగులే చేశాడు. ప్రస్తుతం క్రీజ్ లో రిషబ్ పంత్, రవింద్ర జడేజా ఉన్నారు. భారత్ 310 పరుగుల వెనుకంజలో ఉంది.

## అల్లుఅర్జున్ బెయిల్ పిటిషన్ వాయిదా



సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణకు అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజర య్యాడు. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు పీపీ కోర్టును సమయం కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. గతంలో విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది. అయితే ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనపై అరెస్టయిన అల్లు అర్జున్‌కు ఈ నెల 13న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది.

తొక్కిసలాటలో మరణించిన మహిళ భర్త ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసులో అరెస్టు చేయకుండా బెయిల్ మంజూరు చేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిసన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌తోపాటు సంధ్య థియేటర్ యజమానులు ఇద్దరికి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. ఇంకా అరెస్ట్ కాని ఇతర నిందితుల్లో నలుగురు సంధ్య థియేటర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు ఉత్తర్వులను జారీచేశారు.

## సల్మాన్‌ఖాన్ సికిందర్ టీజర్ వాయిదా




బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది.

అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం 11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతా లో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథనేపథ్యంలోఈసినిమాఉండబోతుందనిఇన్‌సైడ్ టాక్.

## రాహుల్‌పై స్లెడ్జింగ్‌కు పాల్పడ్డ నాథన్ లియాన్

బాక్సింగ్ డే టెస్టు తొలి ఇన్నింగ్స్?లో టీమ్‌ఇండియా బ్యాటర్ కేఎల్ రాహుల్ 24 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ ఇన్నింగ్స్?లో 42 బంతులు ఎదుర్కొన్న రాహుల్ క్రీజులో కాస్త కుదురుకున్నట్లు కనిపించినా, కమిన్స్? బౌలింగ్?లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే రాహుల్ బ్యాటింగ్?కు రాగానే ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ అతడి ఏకాగ్రత దెబ్బతీసే ప్రయత్నం షురూ చేశాడు. తన మాటలతో కవ్వింపు చర్యలకు పాల్పడ్డాడు. 'సిరీస్?లో ఓపెనర్?గా రాణిస్తున్నావ్ కదా. ఏం తప్పు చేశావు. నీకు ఈ డిమోషన్ ఏంటి? ఓపెనర్?వి వన్ డౌన్?లో బ్యాటింగ్?కు వచ్చావేంటి?' అంటూ రాహుల్?పై స్లెడ్డింగ్?కు పాల్పడ్డాడు. లియాన్ కామెంట్స్? స్టంప్ మైక్?లో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్? అయ్యాయి. గతంలోనూ భారత బ్యాటర్లను ఆసీస్ ప్లేయర్లు స్లెడ్జింగ్ సందర్భాలు చాలానే ఉన్నాయి. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో కేఎల్ రాహుల్ మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. పెర్త్ టెస్ట్?లో రెండో ఇన్నింగ్స్?లో ఆకట్టుకున్న రాహుల్, తర్వాత మ్యాచ్?ల్లోనూ రాణించాడు. గబ్బా టెస్టు డ్రా గా ముగియడంలోనూ రాహుల్ పాత్ర ఉంది. అయితే గత రెండు మ్యాచ్?ల్లో మిడిల్ ఆర్డర్?లో బ్యాటింగ్?కు దిగిన కెప్టెన్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలయ్యాడు. దీంతో బాక్సింగ్ డే టెస్టులో యశస్వితో కలిసి రోహిత్ శర్మ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అందువల్లే రాహుల్ వన్? డౌన్?లో రావాల్సి వచ్చింది. ఇదే విషయం గురించి ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ కామెంట్స్ చేశాడు. ఓపెనర్? నుంచి మూడో స్థానం?లో బ్యాటింగ్ చేయడానికి నువ్వు ఏమి తప్పు చేశావని లియాన్ స్లెడ్జింగ్?కు పాల్పడ్డాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609